# విలేకరులు కావలెను

TV6 NATINAL NEWS CHANNEL

కదిలించే వార్త తెలుగు దినపత్రికకు

తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న

ఆంధ్రప్రదేశ్, తెలంగాణా లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ,మండలాల విలేకరులు కావలెను.తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలను రాయగలిగి ఉన్న వారికీ, వార్తలను టైపు చేయగలిగి ఉన్న వారికీ ప్రాధాన్యత ఇవ్వబడును.

వివరములకు ఈ క్రింది ఫోన్ నెంబర్ ని సంప్రదించండి:

99592 92159



KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 06 సంచిక : 167 పేజిలు : 08, వెల రూ. 5రూ/ సోమవారం- 08 - డిసెంబర్ - 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar. Warangal. Khammam. Nalgonda. Nizamaba


### ఈ పవిత్ర భూమిలో అడుగుపెట్టడం

# నన్ను ముగ్ధుడ్ని చేసింది

- ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
- ఉడుపి క్షేత్రాన్ని సందర్శించిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- భారతదేశ ఆధ్యాత్మిక శక్తి కేంద్రం ఉడుపి అని అభివర్ణించిన వైనం
- బృహత్ గీతోత్సవంలో పాల్గొని భగవద్గీత సందేశాన్ని స్మరించుకున్న పవన్
- శ్రీ సుగుణేంద్ర తీర్థ స్వామీజీ ఆధ్వర్యంలోని కార్యక్రమాలపై ప్రశంసలు



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కర్ణాటకలోని ప్రముఖ పుణ్యక్షేత్రం ఉడుపిని సందర్శించారు. ఈ పవిత్ర భూమి భారతదేశపు ఆధ్యాత్మిక శక్తి కేంద్రమని ఆయన అభివర్ణించారు. శ్రీకృష్ణుడు నిత్యం కొలువై ఉండే ఈ నేలపై అడుగుపెట్టడం తన అద ృష్టమని పేర్కొన్నారు. బృహత్ గీతోత్సవం శుభ సందరరేగా స్వామివారి ఆశీస్సులు కోరుకోవడానికి ఇక్కడికి వచ్చానని - మిగతా 2 లో

## కడప మేయర్ ఎన్నికకు నోటిఫికేషన్




- ఈ నెల 11న కొత్త మేయర్ ఎన్నిక!
- కడప నగర మేయర్ ఎన్నికకు నోటిఫికేషన్ జారీ
- ఈ నెల 11న ప్రత్యేక సమావేశంలో కొత్త మేయర్ ఎన్నిక
- అవినీతి ఆరోపణలతో మాజీ మేయర్ సురేష్ బాబు తొలగింపు
- ఎన్నికను సవాల్ చేస్తూ హైకోర్టులో మాజీ మేయర్ పిటిషన్

### పవన్ కల్యాణ్‌కు

## 'అభినవ కృష్ణదేవరాయ' బిరుదు




- బిరుదు ప్రదానం చేసిన ఉడిపి పీఠాధిపతి
- ఉడిపి పుట్టిగే మఠంలో పవన్ కల్యాణ్‌కు 'అభినవ కృష్ణ దేవరాయ' బిరుదు
- పీఠాధిపతి సుగుణేంద్ర స్వామీజీ చేతుల మీదుగా సత్కారం
- రాష్ట్ర ప్రయోజనాల కోసమే 21 స్థానాల్లో పోటీ చేశానన్న పవన్
- భగవద్గీత ప్రతి ఒక్కరి జీవితానికి మార్గదర్శి అని వ్యాఖ్య
- ధర్మ స్థాపనకే తన రాజకీయ ప్రస్థానమని స్పష్టీకరణ

### గతంలోనే నోటీసులు ఇచ్చినా

## పట్టించుకోలేదు!




- గోవా క్లబ్ అగ్నిప్రమాదంలో సంచలన విషయాలు వెలుగులోకి
- ఇరుకైన మార్గాలు.. తాటాకులతో అలంకరణ వల్ల పెరిగిన ప్రమాద తీవ్రత
- ప్రమాద సమయంలో డ్యాన్స్ ఫ్లోర్ పై వంద మందికి పైగా జనం

### హైదరాబాదులో అమెరికా కాన్సులేట్

## రోడ్డుకు డొనాల్డ్ ట్రంప్ పేరు

- గ్లోబల్ సమ్మిట్ వేళ కీలక నిర్ణయాలు
- హైదరాబాద్‌లో ట్రంప్, గూగుల్ పేర్లతో వీధులు
- విప్రో, మైక్రోసాఫ్ట్ పేర్లపైనా భవిష్యత్తులో పరిశీలన
- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ సందరరేగా ప్రభుత్వ ప్రకటన
- రాష్ట్రాన్ని ఆవిష్కరణల కేంద్రంగా నిలపాలన్నదే ప్రభుత్వ లక్ష్యం



తెలంగాణను పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చే వ్యూహంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కీలక ప్రతిపాదనలు చేసింది. హైదరాబాద్‌లోని అమెరికా కాన్సులేట్ జనరల్ కార్యాలయానికి వెళ్లే రహదారికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేరు పెట్టాలని ఆదివారం నిర?యించింది. ఈ రహదారిని ఇకపై 'డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ'గా పిలవనున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ ప్రతిపాదన గురించి కేంద్ర విదేశాంగ శాఖకు, అమెరికా రాయబార కార్యాలయానికి త్వరలోనే లేఖ రాయనున్నట్లు ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంవో) ఒక ప్రకటనలో పేర్కొంది.ఈ నిర?యంతో పాటు మరికొన్ని కీలక రహదారులకు కూడా ప్రముఖుల, సంస్థల పేర్లను - మిగతా 2 లో

### పోటీ పక్క రాష్ట్రాలతో కాదు

## ప్రపంచ దేశాలతో




- గ్లోబల్ సమ్మిట్‌కి సర్వం సిద్ధం!
- సమ్మిట్ ద్వారా 2047నాటికి 3 ఫైనాన్షియల్ మెగా-గోల్స్ సాధించే లక్ష్యంగా ముందుకెళ్తోంది రేవంత్ ప్రభుత్వం
- ఊపిరి ఉన్నంతవరకు తెలంగాణ రైజింగ్‌కు తిరుగుండదు
- 'తెలంగాణ రైజింగ్ సమ్మిట్' 2025 ద్వారా తన విజన్‌ను ప్రపంచానికి తెలియజెప్పే లక్ష్యంతో ముందుకు సాగుతోంది

### కేసీఆర్ పోయి రేవంత్ వచ్చారంతే

## అందులో మాత్రం మార్పేమీ లేదు




- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- ఇందిరా పార్క్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో మహాధర్నా
- కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ కుటుంబ, అవినీతి పార్టీలేనన్న కిషన్ రెడ్డి
- హామీల అమలుపై చర్చకు రావాలంటూ సీఎం రేవంత్‌కు సవాల్
- నిరుద్యోగ భృతి, పెన్షన్ల పెంపు ఏమైందని నిలదీత
- కేసీఆర్ పోయి రేవంత్ వచ్చినా, పాలనలో మార్పు లేదని విమర్శ

### డిసెంబరు 9న

## 'విజయ్ దివస్'




- రాష్ట్రవ్యాప్త సంబరాలకు పిలుపునిచ్చిన కేటీఆర్
- కేసీఆర్ దీక్ష ఫలితంగా వచ్చిన విజయాన్ని స్మరించుకోవాలని కేటీఆర్ సూచన
- ప్రతి నియోజకవర్గంలో సంబరాలు నిర్వహించాలని
- పార్టీ శ్రేణులకు ఆదేశం
- వేడుకల నిర్వహణకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేస్తున్న బీఆర్ఎస్

## నిన్నటి వరకు ఒక లెక్క

## గ్లోబల్ సమ్మిట్ తర్వాత మరో లెక్క

- సీఎం రేవంత్ రెడ్డి
- కాంగ్రెస్ ప్రభుత్వ రెండేళ్ల పాలన పూర్తి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి సందేశం
- హైదరాబాద్‌లో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు సర్వం సిద్ధం
- యువతకు కొలువులు, రైతులకు దన్ను, మహిళలకు భరోసా ఇచ్చామన్న ముఖ్యమంత్రి
- తెలంగాణను దేశ గ్రోత్ ఇంజిన్‌గా మార్చడమే లక్ష్యమని స్పష్టీకరణ
- గ్లోబల్ సమ్మిట్ తర్వాత తెలంగాణలో కొత్త లెక్క మొదలవుతుందని వ్యాఖ్య
- రాష్ట్ర ప్రజలకు ప్రజాపాలన రెండేళ్ల విజయోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి
- అహర్నిశలూ శ్రమించి రాష్ట్రాన్ని శిఖరాగ్రాన నిలిపేందుకు శ్రమించానన్న సీఎం



నేటి నుంచి రెండు రోజుల పాటు జరగనున్న ప్రతిష్టా'త్మక 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'కు హైదరాబాద్ నగరం సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. ఫ్యూచర్ సిటీ వేదికగా జరిగే ఈ సదస్సు కోసం దేశ, విదేశాల నుంచి ప్రతినిధులు తరలివస్తుండటంతో నగరం ఆధునిక హంగులను సంతరించుకుంది. ఈ కీలక తరుణంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందరరేగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'ఎక్స్' వేదికగా ప్రజలకు హ ృదయపూర్వక సందేశాన్ని అందించారు. తెలంగాణ ప్రగతి ప్రస్థానాన్ని వివరిస్తూ, భవిష్యత్ కార్యాచరణపై స్పష్టతనిచ్చారు."జాతి కోసం... జనహితం కోసం... గొప్ప కలలు కనాలంటే ధైర్యం ఉండాలి... గొప్ప కార్యాలు చేయాలంటే మహా సంకల్పం కావాలి" అంటూ తన సందేశాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి, గత రెండేళ్లుగా అహర్నిశలు శ్రమించి తెలంగాణను ప్రగతి శిఖరాలపై నిలబెట్టేందుకు తపించానని - మిగతా 2 లో

# సంపాదకీయం

## పేరుమార్పుతో సరా

వలసపాలనాకాలపు వాసనలను వదిలించుకొనే పేరిట కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మరో నిర?యం తీసుకుంది. గవర్నర్ల అధికారిక నివాసం రాజ్‌భవన్ పేరును లోక్‌భవన్‌గా మార్చాలని కేంద్రం నుంచి సూచన పేరిట ఆదేశాలు అందడంతో రాష్ట్రాలు ఆ పనిలో ఉన్నాయి. పేరులో ఏమున్నది, మార్చితే పోయేదేమున్నది అనుకోవచ్చును గానీ, అంతా పేరులోనే ఉందని అనుకోబట్టే కేంద్రం ఈ పథకాన్ని ప్రకటించినమాట నిజం. పేరు మార్చినంతనే ప్రయోజనం లేదు, పేరు కాదు, ముందు బుద్ధి మారాలి, మీ తీరుమారాలి అని తమిళనాడు పాలకుడు స్టాలిన్ వంటివారు గిల్లుతున్నారు కానీ, పేరు మార్పుతో తమకు మరింత మన్నన దక్కుతుందని, రాజకీయ పెన్నిధి సమకూరుతుందని బీజేపీ నమ్ముతోంది.కొత్త నామఫలకం తీర్చిదిద్దిన ఆ భవనంలో ఇకముందు కూడా ఉండేది, ఉండబోయేది ఆ గవర్నరే. మారింది నివాసం పేరే కానీ ఆ వ్యవస్థ కాదు. గవర్నర్ వ్యవస్థే బ్రిటిష్ వలసపాలనా కాలం అవశేషం. బ్రిటిష్‌కాలంలో గవర్నర్లంటే అధికారం, అహంకారం, అణచివేత, అమానుషత్వాల కలబోత. ఆ వ్యవస్థను మనం ఇంకా కొనసాగించుకుంటూ, మరోపక్క కేవలం పేరుమార్చడం ద్వారా అది ప్రజలపక్షమని సందేశం ఇవ్వదల్చుకున్నట్టు ఉంది. రాజ్ స్థానంలో లోక్ అనడం ద్వారా దీనిని జనభవనంగా జనులందరూ విశ్వసించాలని కేంద్రం ఆలోచన కావచ్చు. బాగానే ఉంది కానీ, జనంతో ప్రత్యక్ష సంబంధం లేని, వారు నేరుగా ఎన్నుకోని, ఇంకా చెప్పాలంటే ప్రజలకు పరిచయం కూడా లేని గవర్నర్ అధికారిక నివాసాన్ని ప్రజాభవనంగా నామకరణం చేయడంలో ఔచిత్యమేమిటని లోకుల అనుమానం.కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ ఇష్టాయిష్టాలకు అనుగుణంగా, తమకు నచ్చినవారిని, సైద్ధాంతికంగా తాము మెచ్చినవారిని ఈ పదవిలో నియమిస్తుంది. వారు మేధావులు కావచ్చు, సకలవిద్యాపారంగతులు కావచ్చును కానీ, ప్రధానంగా ప్రధాని ఎంపికలో తమ మాట వినే లక్షణం పనిచేస్తుంది. ఆయన సూచనమేరకు రాష్ట్రపతి వద్దు కాదు లేదు వంటి సంశయాలకు తావు ఇవ్వకుండా ఆ నియామకాలు జరుపుతారు. రాష్ట్రపతికి నచ్చినంతకాలం గవర్నర్లు పదవిలో ఉంటారు తప్ప, ప్రజలు మెచ్చినంతకాలం కాదు. తన నియామకంతో సంబంధంలేని ప్రజలకు సహజంగానే గవర్నర్ జవాబుదారీ కాదు. వారు తనకు ఓటువేయరు కనుక, నేరుగా బాధ్యత వహించాల్సిన బాధ కూడా లేదు. ఆయన జవాబు చెప్పుకోవాల్సింది రాష్ట్రపతికీ, కట్టుబడాల్సింది రాజ్యాంగానికే. ప్రజలు ఎన్నుకొనే పార్టీలు, అవి ఏర్పాటు చేసే ప్రభుత్వాలు, మంత్రివర్గాలు మాత్రం ప్రజలకు తలవంచాలి, శాసనసభకు జవాబు చెప్పుకోవాలి, ప్రజాభీష్టానికి తలొగ్గాలి. కేవలం సమన్వయకర్తగా, కేంద్రం దూతగా, నామమాత్రపు పాలకుడుగా ఉంటున్న గవర్నర్ ఇంటిని జనభవనం అనడం జనానికి సరైనదిగా కనిపించడం లేదు. విపక్షాల విమర్శలను అటుంచితే, కేంద్రం ప్రతిపాదించిన ఈ మార్పుకు పౌరసమాజం నుంచి, సామాన్యజనం నుంచి సానుకూల స్పందన రాకపోవడానికి కారణం గవర్నర్ వ్యవస్థ పనితీరు. అస్మదీయులే గవర్నర్లుగా నియమితులవుతారు కనుక డబుల్ ఇంజన్ సర్కార్లకు ఏ సమస్యా రాకపోవడం సహజం. కానీ, విపక్షపార్టీల ఏలుబడిలో ఉన్న రాష్ట్రాల్లో గవర్నర్లు మరొక ప్రత్యామ్నాయ పాలనావ్యవస్థగా తయారై, ఎలా వ్యవహరిస్తున్నారో చూస్తున్నాం. తమిళనాడు నుంచి పశ్చిమబెంగాల్ వరకూ గవర్నర్లు తామే ప్రతిపక్షంగా, ప్రతిపక్షనాయకుడిలాగా వ్యవహరిస్తూ, ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలను విమర్శించడం, ఘర్షణపడుతూండటం, బిల్లులను తొక్కిపెట్టి, ఎటూ తేల్చకుండా వదిలేసి పాలనను స్తంభింపచేయడం గమనిస్తున్నాం. 'రాజ్' అన్నది రాజరికాన్నో, బ్రిటిష్ రాజ్యాన్నో ప్రతిబింబిస్తున్నదని, గవర్నర్‌ను అలా చూడటం, ఆయన నివాసాన్ని రాజభవనం అనడం తగదని కేంద్రం అనుకుంటున్నందుకు సంతోషించాల్సిందే. అది పాలకుడి భవనం కాదు, ప్రజల భవనమనీ, ప్రజాసేవకుడి భవనమనీ కేంద్రం సందేశాన్ని ఇవ్వదల్చుకున్నందుకు మెచ్చాల్సిందే. తదనుగుణంగా ఈ అమ ృతభారతంలో గవర్నర్ వ్యవస్థను ప్రజానుకూల, ప్రజాకేంద్రిత వ్యవస్థగా సరిదిద్దాలి. గవర్నర్ అధికారాలు, విధులు, బాధ్యతల్లో మార్పులేవీ లేకుండా, వారి వ్యవహారశైలి అలాగే కొనసాగుతూంటే, కేవలం ఇంటిపేరుకు జనాన్ని తగిలించినమాత్రాన వారు పండుగ చేసుకోలేరు. 'లోక్‌భవన్' అన్నందుకు ఆ మార్పు కనబడాలి.

## ఈ పవిత్ర భూమిలో అడుగుపెట్టడం నన్ను ముగ్ధుడ్ని చేసింది

**మొదటిపేజీ తరువాయి** – తెలిపారు.ఈ సందరరేగా పవన్ కల్యాణ్ సోషల్ మీడియాలో స్పందిస్తూ.. "శ్రీకృష్ణుడు కొలువైన, ముఖ్యప్రాణ హనుమంతుడు శాశ్వత సంరక్షకుడిగా నిలిచిన, జగద్గురు మధ్వాచార్యులు తన జ్ఞానంతో ఎందరినో చైతన్యపరిచిన పవిత్ర భూమి ఉడిపి. మన నాగరికతకు ఆత్మలాంటి భగవద్గీత సందేశాన్ని జరుపుకునేందుకు భక్తులతో కలవడం ఆనందంగా ఉంది" అని తెలిపారు.శ్రీ సుగుణేంద్ర తీర్థ స్వామీజీ దార్శనిక మార్గదర్శకత్వంలో ఈ పవిత్ర భూమి చారిత్రక ఆధ్యాత్మిక ఉద్యమాలకు సాక్షిగా నిలుస్తోందని పవన్ ప్రశంసించారు. కోటి భగవద్గీత చేతిరాత ప్రాజెక్టు నుంచి లక్ష కంఠ పారాయణం వరకు చేపట్టిన కార్యక్రమాలు ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందికి స్ఫూర్తినిస్తున్నాయని కొనియాడారు. భగవద్గీత సందేశం మన చర్యలకు మార్గనిర్దేశం చేసి, సమాజాన్ని బలోపేతం చేసి, జాతీయ స్ఫూర్తిని ఉన్నత స్థాయికి తీసుకువెళ్లాలని ఆకాంక్షించారు. అనంతరం జై శ్రీ క ృష్ణ, జై హనుమాన్, జై హింద్ అంటూ తన సందేశాన్ని ముగించారు.

## డిసెంబరు 9న 'విజయ్ దివస్'

**మొదటిపేజీ తరువాయి** – తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన వెలువడిన చారిత్రక దినమైన డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా 'విజయ్ దివస్' వేడుకలను ఘనంగా నిర్వహించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణ సాధన కోసం కేసీఆర్ చేసిన ఆమరణ నిరాహార దీక్ష ఫలించిన రోజును పండుగలా జరుపుకోవాలని ఆయన సూచించారు.ఈ మేరకు ఆదివారం పార్టీ నాయకులతో సమావేశమైన కేటీఆర్, ప్రతి నియోజకవర్గ, మండల, మున్సిపాలిటీ స్థాయిలో సంబరాలు చేపట్టాలని ఆదేశించారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో డిసెంబర్ 9 ఒక మైలురాయి అని, ఆ రోజును ప్రజలందరూ గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.ప్రత్యేక రాష్ట్రం కోసం కేసీఆర్ 2009 నవంబర్ 29న నిరాహార దీక్ష ప్రారంభించగా, తీవ్రమైన ఉద్యమ ఒత్తిడి నేపథ్యంలో 10 రోజుల తర్వాత డిసెంబర్ 9న కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ చారిత్రక నేపథ్యాన్ని స్మరించుకుంటూ వేడుకలు జరపాలని కేటీఆర్ తెలిపారు. "తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం చేసిన పోరాట ఫలితాలు మనకు గర్వకారణం. దీక్ష ద్వారా సాధించిన విజయాన్ని జరుపుకుందాం" అని ఆయన అన్నారు.ఈ వేడుకల నిర్వహణ కోసం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేస్తోంది. పార్టీ కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాల్లో సమావేశాలు, సాంస్క ృతిక కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ వేడుకలు ప్రజల్లో ఐక్యతను పెంపొందిస్తాయని పార్టీ నాయకులు భావిస్తున్నారు.

## కడప మేయర్ ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల




**మొదటిపేజీ తరువాయి** – కడప నగర పాలక సంస్థ మేయర్ పదవికి ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైంది. ఈ నెల 11వ తేదీన ప్రత్యేక సమావేశం నిర్వహించి కొత్త మేయర్‌ను ఎన్నుకోనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలతో జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదితి సింగ్ నోటిఫికేషన్ జారీ చేశారు. నోటిఫికేషన్ ప్రకారం, ఈ నెల 11న ఉదయం 11 గంటలకు కార్పొరేషన్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో కార్పొరేటర్లు, ఎక్స్-అఫీషియో సభ్యులు పాల్గొని నూతన మేయర్‌ను ఎన్నుకుంటారు. అవినీతి, అక్రమాల ఆరోపణల నేపథ్యంలో వైసీపీ నేత, నాటి మేయర్ వి. సురేష్ బాబును పదవి నుంచి తొలగించిన విషయం తెలిసిందే. ఆయన స్థానంలో డిప్యూటీ మేయర్ ముంతాజ్ బేగంను తాత్కాలిక మేయర్‌గా నియమించారు.ప్రస్తుత పాలకవర్గం పదవీకాలం మరో ఐదు నెలల్లో ముగియనుండటంతో, నగర అభివ ృద్ధి పనులకు ఆటంకం కలగకుండా ఉండేందుకు పూర్తిస్థాయి మేయర్‌ను ఎన్నుకోవడం అనివార్యంగా మారింది.ఇదిలా ఉండగా, తనను పదవి నుంచి తొలగించడాన్ని, ఎన్నికల నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ సురేష్ బాబు హైకోర్టును ఆశ్రయించారు. శుక్రవారం ఆయన దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై ఈ నెల 9న విచారణ జరగనుంది. కోర్టు తీర్పు తర్వాతే మేయర్ ఎన్నికపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## నిన్నటి వరకు ఒక లెక్క గ్లోబల్ సమ్మిట్ తర్వాత మరో లెక్క



**మొదటిపేజీ తరువాయి** – పేర్కొన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో శిథిలమైన వ్యవస్థలను సరిదిద్ది, నిరుద్యోగ యువతకు కొలువుల జాతరతో కొత్త భరోసా కల్పించామని తెలిపారు. రుణభారంతో కుంగిపోయిన రైతులకు అండగా నిలిచి దేశానికే ఆదర్శంగా నిలిచామని గుర్తుచేశారు. ఆడబిడ్డల ఆకాంక్షలకు ఆర్థికంగా చేయూతనివ్వడంతో పాటు, కేవలం కొద్దిమందికే పరిమితమైన వ్యాపార రంగాన్ని బలోపేతం చేశామని వివరించారు.సామాజిక న్యాయం తమ ప్రభుత్వ ప్రాధాన్యత అని స్పష్టం చేస్తూ, బలహీన వర్గాల వందేళ్ల ఆకాంక్ష అయిన కులగణన చేపట్టామని, మాదిగ సోదరుల దశాబ్దాల ఉద్యమానికి ఎస్సీ వర్గీకరణ ద్వారా న్యాయం చేశామని తెలిపారు. విద్యను బతుకుదెరువుకు బ్రహ్మాస్త్రంగా భావించి, 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల' నిర్మాణానికి పునాదులు వేశామని, స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీలకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. స్వేఛ్ఛ, సామాజిక న్యాయం, సమానత్వం అనే మూల సిద్ధాంతాలతో ముందుకు సాగుతూ, ప్రజాకవి అందెశ్రీ రచించిన 'జయ జయహే తెలంగాణ' గీతానికి రాష్ట్ర అధికారిక గీతంగా గుర్తింపునిచ్చామని చెప్పారు.ఈ రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రస్తావిస్తూ, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, సన్నధాన్యాలకు రూ.500 బోనస్, కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులుగా మార్చే పథకాలు తమ పాలనకు నిదర్శనాలని అన్నారు. కేవలం నేటి అవసరాలు తీర్చడమే కాకుండా, 2047 నాటికి స్వతంత్ర భారతావని వందేళ్ల మైలురాయికి చేరేనాటికి తెలంగాణ ఎలా ఉండాలనే దానిపై లోతైన అధ్యయనంతో ఒక మార్గదర్శక పత్రాన్ని సిద్ధం చేశామని వెల్లడించారు. "గత పాలకులు కలలో కూడా ఊహించని విజన్‌కు ప్రాణం పోసి ప్రణాళికలతో ప్రపంచ వేదికపై రీసౌండ్ చేయడానికి సిద్ధమయ్యాం. నిన్నటి వరకు ఒక లెక్క.. రేపటి గ్లోబల్ సమ్మిట్ తర్వాత మరో లెక్క" అని సీఎం తన పోస్ట్‌లో పేర్కొన్నారు. రాష్ట్రంలోని నాలుగు కోట్ల ప్రజలు ఇచ్చిన ఓటు, వారి ఆశీర్వాదాలే తనకు ధైర్యాన్ని, సంకల్పాన్ని ఇచ్చాయని, వారి ప్రేమాభిమానాలే తనకు సర్వస్వమని తెలిపారు. "తెలంగాణ నాకు తోడుగా ఉన్నంత వరకు... ఈ గొంతులో ఊపిరి ఉన్నంత వరకు.తిరుగు లేదు" అని తన సందేశాన్ని ముగించారు.

## కేసీఆర్ పోయి రేవంత్ వచ్చారంతే అందులో మాత్రం మార్పేమీ లేదు

**మొదటిపేజీ తరువాయి** – కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య ఎలాంటి తేడా లేదని, ఈ రెండూ కుటుంబ, అవినీతి పార్టీలేనని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు.హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద బీజేపీ 'రెండేళ్ల కాంగ్రెస్ నయవంచన పాలన' పేరుతో ఆదివారం మహా ధర్నా నిర్వహించింది. ఈ సందరరేగా కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చని హామీలపై ఒక చార్జ్‌షీట్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ కుటుంబం రాష్ట్రాన్ని ఎలా దోచుకుందో చూశామని, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలోనూ అదే జరుగుతోందని ఆరోపించారు. మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణ, ఇప్పుడు అప్పుల రాష్ట్రంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజలకు ఏం చేశారని 'ప్రజా పాలన' పేరుతో ఉత్సవాలు నిర్వహిస్తున్నారంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఆయన మండిపడ్డారు. "కేసీఆర్ పోయి రేవంత్ రెడ్డి వచ్చారంతే.. పాలనలో, దోపిడీలో ఎలాంటి మార్పు లేదు" అని ఆయన వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలతో ఎందుకు రాజీనామా చేయించలేదని సీఎంను నిలదీశారు.నిరుద్యోగ భ ృతి రూ.4 వేలు, వ ృద్ధులు, వికలాంగులకు పెన్షన్ల పెంపు, ఉద్యోగాల భర్తీ వంటి హామీల గతి ఏమైందని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. బెల్ట్ షాపులను రద్దు చేస్తామని చెప్పి, ఇప్పుడు మద్యం అమ్మకాలతో కుటుంబాలను రోడ్డున పడేస్తున్నారని విమర్శించారు. ఈ రెండేళ్లలో ఇచ్చిన హామీలు అమలు చేసి ఉంటే, తనతో బహిరంగ చర్చకు రావాలంటూ సీఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. ఈ ధర్నాలో బీజేపీ ఎమ్మెల్యేలు, నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పవన్ కల్యాణ్ కు 'అభినవ కృష్ణదేవరాయ' బిరుదు

**మొదటిపేజీ తరువాయి** – ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు అరుదైన గౌరవం లభించింది. ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఉడిపిలో ఆయనకు 'అభినవ కృష్ణ దేవరాయ' అనే బిరుదును ప్రదానం చేశారు. కర్ణాటకలోని ఉడిపి పర్యాయ పుట్టిగే శ్రీకృష్ణ మఠం ఆధ్వర్యంలో నిర్వహించిన బ ృహత్ గీతోత్సవ కార్యక్రమంలో మఠాధిపతి శ్రీ సుగుణేంద్ర తీర్థ స్వామీజీ ఈ బిరుదును పవన్ కల్యాణ్‌కు అందజేశారు. ఈ సందరరేగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, భగవద్గీత ప్రాముఖ్యత, ధర్మం, తన రాజకీయ ప్రయాణం గురించి కీలక వ్యాఖ్యలు చేశారు.ఈ కార్యక్రమానికి తాను ఉప ముఖ్యమంత్రిగానో, ప్రజాసేవకుడిగానో రాలేదని, ధర్మాన్ని అన్వేషించే ఒక వినయపూర్వక సాధకుడిగా మాత్రమే వచ్చానని పవన్ స్పష్టం చేశారు. సరైన పాలన, సేవ, బాధ్యతలతో కూడిన ప్రతి చర్యే నిజమైన నాయకత్వానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికలకు ముందు తాను కూడా అర్జునుడిలాంటి సందిగ్ధతను ఎదుర్కొన్నానని గుర్తుచేసుకున్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కంటే రాష్ట్ర సమగ్ర శ్రేయస్సే ముఖ్యమని, ధర్మాన్ని అనుసరించే కేవలం 21 స్థానాలకే పరిమితమయ్యానని వివరించారు.భగవద్గీత అనేది కేవలం ఒకసారి చదివి, ఎర్ర వస్త్రంలో చుట్టి పూజాగదిలో పెట్టే గ్రంథం కాదని పవన్ అన్నారు. జీవితంలో ఎదురయ్యే ప్రతి నిర?యంలో, ప్రతి గందరగోళంలో, ప్రతి అంతర్గత పోరాటంలో గీత మనతోనే నడుస్తుందని, మన కురుక్షేత్రాల్లో స్థిరమైన తోడుగా నిలుస్తుందని తెలిపారు. నేటి తరం యువత నిరంతరం సమాచార వెల్లువ, కెరీర్ ఒత్తిడి, గుర్తింపు సంక్షోభం, వైఫల్య భయాలు వంటి ఆధునిక కురుక్షేత్రాలను ఎదుర్కొంటోందని, వారికి అత్యంత అవసరమైన మానసిక బలం, భావోద్వేగ నిలకడను గీత అందిస్తుందని అభిప్రాయపడ్డారు.మన కర్మభూమి ఎన్నో దండయాత్రలను తట్టుకుని నిలబడింది ఆయుధాలు లేదా సంపదతో కాదని, ధర్మాన్ని సజీవంగా ఉంచిన గ్రంథాలు, సంప్రదాయాలు, సాధువులు, పవిత్ర సంస్థల వల్లేనని పవన్ ఉదాటించారు. ఐన్‌స్టీన్ నుంచి ఓపెన్‌హైమర్ వరకు ఎందరో ప్రపంచ మేధావుల ఆలోచనలను గీత శతాబ్దాలుగా ప్రభావితం చేస్తోందని గుర్తు చేశారు. ఉడిపి వంటి పుణ్యక్షేత్రాల్లో ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులు సమావేశమైనప్పుడు 'వసుధైక కుటుంబం' అనే ప్రాచీన భారతీయ దార్శనికతకు జీవం పోస్తారని, ఇదే నేడు ప్రపంచానికి భారత్ అందిస్తున్న సందేశమని వివరించారు. జగద్గురు మధ్వాచార్యుల శాశ్వత వారసత్వం ద్వారా మన ఆధ్యాత్మిక సంపదను కాపాడిన వారిని స్మరించుకోవాలని పిలుపునిచ్చారు.



## హైదరాబాదులో అమెరికా కాన్సులేట్ రోడ్డుకు డొనాల్డ్ ట్రంప్ పేరు



**మొదటిపేజీ తరువాయి** – ఖరారు చేశారు. రావిర్యాల వద్ద నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్డును, ప్రతిపాదిత రీజనల్ రింగ్ రోడ్డును కలిపే గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డుకు పద్మభూషణ్ రతన్ టాటా పేరు పెట్టనున్నారు. ఇప్పటికే రవిర్యాల వద్ద ఉన్న ఇంటర్‌ఛేంజ్‌కు 'టాటా ఇంటర్‌ఛేంజ్' అని పేరు ఉన్న విషయం తెలిసిందే.అదేవిధంగా, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో గూగుల్ నిర్మిస్తున్న భారీ క్యాంపస్ సమీపంలోని రహదారికి 'గూగుల్ స్ట్రీట్' అని నామకరణం చేయనున్నారు. గత నెలలో ఢిల్లీలో జరిగిన యూఎస్-ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్ ఫోరమ్ సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్‌లోని ముఖ్యమైన రోడ్లకు ప్రపంచస్థాయి కార్పొరేషన్ల పేర్లు పెడతామని ప్రకటించారు. దానికి అనుగుణంగానే ఈ నిర్ణయాలు తీసుకున్నారు. భవిష్యత్తులో 'మైక్రోసాఫ్ట్ రోడ్', 'విప్రో జంక్షన్' వంటి పేర్లను కూడా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.సోమవారం నుంచి హైదరాబాద్ సమీపంలో జరగనున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'కు ముందు ఈ ప్రకటనలు వెలువడటం ప్రాధాన్యం సంతరించుకుంది. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో 44 దేశాల నుంచి 154 మంది అంతర్జాతీయ ప్రతినిధులు పాల్గొననున్నారు. ఈ సదస్సు ద్వారా రాష్ట్రంలో పెట్టుబడి అవకాశాలను ప్రపంచానికి చాటి చెప్పడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్తోంది.

## నోటీసులు ఇచ్చినా పట్టించుకోలేదు!

**మొదటిపేజీ తరువాయి** – గోవాలోని 'బర్చ్ బై రోమియో లేన్' నైట్ క్లబ్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో 25 మంది సజీవ సమాధి అయిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో ప్రాణనష్టం భారీగా జరగడానికి కారణం క్లబ్ పరిసరాలేనని అధికారుల ప్రాథమిక దర్యాప్తులో తేలింది. క్లబ్ లోకి వెళ్లే మార్గం ఇరుకుగా ఉండడంతో పాటు అలంకరణ కోసం క్లబ్ ముందు ఏర్పాటు చేసిన తాటాకుల వల్ల మంటలు వేగంగా విస్తరించాయని చెబుతున్నారు. క్లబ్ నిర్వాహకులు నిబంధనలు ఉల్లంఘించినట్లు తెలుస్తోంది. గతంలో క్లబ్ ను పరిశీలించిన అధికారులు.. పరిసరాలను గమనించి ఆ ఏరియాలో క్లబ్ నిర్వహణకు అనుకూలం కాదని, వెంటనే క్లబ్ ను మూసేయాలని నోటీసులు కూడా జారీ చేశారని సమాచారం. అయితే, ఈ నోటీసులను లెక్కచేయకుండా క్లబ్ ను నడపడం వల్ల తాజాగా జరిగిన ప్రమాదంలో ప్రాణనష్టం ఎక్కువైందని అధికారులు చెబుతున్నారు. అగ్నిప్రమాదం జరిగిన వెంటనే సహాయక సిబ్బంది అక్కడికి చేరుకున్నప్పటికీ ఇరుకైన మార్గాల కారణంగా మంటలు ఆర్పడంలో ఆలస్యం జరిగిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. శనివారం క్లబ్ కోలాహలంగా ఉంది. అర్ధరాత్రి దాటిన తర్వాత సుమారు 1 గంట ప్రాంతంలో డ్యాన్స్ ఫ్లోర్ పై వంద మందికి పైగా డ్యాన్స్ చేస్తుండగా ఒక్కసారిగా భారీ శబ్దం వినిపించింది. ఆపై మంటలు ఎగిసిపడడంతో తీవ్ర గందరగోళం ఏర్పడింది. జనం భయాందోళనతో పరుగులు తీశారు. ఇంతలోనే మంటలు క్లబ్ అంతటా వ్యాపించాయి. పొగ కారణంగా బయటకు వెళ్లే మార్గం కనిపించక చాలామంది మరణించారు. అగ్నిప్రమాదం నేపథ్యంలో క్లబ్ నిర్వాహకులపై చర్యలు చేపట్టినట్లు గోవా సీఎం ప్రమోద్ సావంత్ తెలిపారు. ఇప్పటికే మేనేజర్‌ను అరెస్టు చేయగా.. క్లబ్ యజమానులపై అరెస్టు వారెంట్ జారీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

## పోటీ పక్క రాష్ట్రాలతో కాదు.. ప్రపంచ దేశాలతో




**మొదటిపేజీ తరువాయి** – మా పోటీ పక్క రాష్ట్రాలతో కాదు.. ప్రపంచ దేశాలతో అంటున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం.. గ్లోబల్ సమ్మిట్‌కి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ సమ్మిట్ ద్వారా 2047నాటికి 3 ఫైనాన్షియల్ మెగా-గోల్స్ సాధించే లక్ష్యంగా ముందుకెళ్తోంది రేవంత్ ప్రభుత్వం.ఊపిరి ఉన్నంతవరకు తెలంగాణ రైజింగ్‌కు తిరుగుండదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజల ఆశీర్వాదమే తన ఆయుధమన్నారు. నిన్నటి వరకు ఒక లెక్క, సమ్మిట్ తర్వాత మరో లెక్క అన్నారు. ఫ్యూచర్ సిటీ తెలంగాణ ప్రగతికి వేగుచుక్క అని పేర్కొన్నారు. గత పాలకులు కలలోనూ ఊహించని విజన్‌కు ప్రాణం పోశామని.. దేశ గ్రోత్ ఇంజిన్‌గా తెలంగాణను మారుస్తామన్నారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ఎక్స్ లో ట్వీట్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన 'తెలంగాణ రైజింగ్ సమ్మిట్' 2025 ద్వారా తన విజన్‌ను ప్రపంచానికి తెలియజెప్పే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. 2047 నాటికి దేశ స్వాతంత్ర్య శతాబ్ది ఉత్సవాల్లోకి అడుగుపెట్టనుంది. ఈ సమ్మిట్ ద్వారా 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ ఎలా చేరుకోనుందో అన్న రోడ్‌మ్యాప్‌ను ప్రభుత్వం ప్రకటించనుంది.ఫ్యూచర్ సిటీ వేదికగా డిసెంబర్ 8, 9 తేదీల్లో జరగనున్న మెగా ఈవెంట్ నిర్వహణకు 100 ఎకరాల్లో అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్- 2025కు 6 ఖండాల్లోని 44 దేశాల నుంచి 154 మంది ప్రతినిధులు హాజరు కానున్నారు. ఒక్క అమెరికా నుంచే 46 మంది ప్రతినిధులు వస్తున్నారు. సదస్సుకు హాజరవుతున్న వారిలో నోబెల్ గ్రహీతలు, ఆర్థికవేత్తలు, దేశ, విదేశాల నుంచి దిగ్గజ పారిశ్రామికవేత్తలు, సినీ, క్రీడా ప్రముఖులు ఉన్నారు. ఇప్పటికే వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులను, కేంద్రమంత్రులను రాష్ట్ర బ ృందాలు ఆహ్వానించాయి. అలాగే.. తెలంగాణలోని అన్ని రాజకీయ పార్టీలను కూడా తెలంగాణ ప్రభుత్వం ఆహ్వానించింది.గ్లోబల్ సమ్మిట్ కోసం అంతర్జాతీయ ప్రమాణాలతో వేదికలు సిద్ధం చేస్తున్నారు. డిసెంబర్ 8వ తేదీ మధ్యాహ్నం తెలంగాణ రైజింగ్ 2047 గ్లోబల్ సమ్మిట్‌ను తెలంగాణ గవర్నర్ జిషు?దేవ్ వర్మ ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం 2:30కి గ్లోబల్ సమ్మిట్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రసంగిస్తారు. మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల మధ్య ప్రముఖులతో వివిధ అంశాలపై చర్చాగోష్టి నిర్వహిస్తారు. డిసెంబర్ 9వ తేదీన సాయంత్రం తెలంగాణ రైజింగ్ గ్లోబల్ విజన్ డాక్యుమెంట్‌ను తెలంగాణ ప్రభుత్వం ఆవిష్కరించనుంది. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల వ్యవస్థగా తీర్చిదిద్దే రోడ్ మ్యాప్‌ను ప్రభుత్వం ప్రకటించనుంది.ఈ క్రమంలోనే నీతి ఆయోగ్, %ఖాదీ% సూచనలతో విజన్ డాక్యుమెంట్ తుది మెరుగులు దిద్దారు. రెండు రోజుల సమ్మిట్‌లో 27 ప్రత్యేక సెషన్లలో టెక్నాలజీ, హెల్త్‌కేర్, ఎనర్జీ, ఆర్థిక అభివ ృద్ధి వంటి 15 ప్రధాన రంగాల్లో చర్చలు నిర్వహిస్తారు. సమ్మిట్ కోసం 50 ఆర్టీసీ బస్సులను వినియోగి స్తున్నారు. పార్కింగ్ ప్లేస్ నుంచి సమ్మిట్‌కి12 ఎలక్ట్రిక్ బస్సుల్లో డెలిగేట్స్‌ను తరలిస్తారు. 6 వేల మంది పోలీసులతో మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు. వెయ్యి సీసీ కెమెరాలు, డ్రోన్లతో సమ్మిట్ చుట్టూ నిఘా ఏర్పాటు చేశారు. మరోవైపు ఇండిగో సంక్షోభంతో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. అవసరమైతే సమ్మిట్‌కు వచ్చే అతిథుల కోసం ప్రత్యేక విమానాలు ఏర్పాటు చేస్తోంది.సమ్మిట్ ద్వారా 3 ఫైనాన్షియల్ మెగా-గోల్స్ సాధించాలని తెలంగాణ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.1. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ, భారత జీడీపీలో 10% వాటా, 2. 2047 నాటికి తెలంగాణను నెట్ జీరో రాష్ట్రంగా తీర్చిదిద్దడం, 3. కోటి మంది తెలంగాణ మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడం. మానవ వనరుల అభివ ృద్ధి, ఉత్పాదకత, ఆవిష్కరణ, పెట్టుబడులు, పొదుపులను మూడు స్తంభాలుగా చేసుకుని ఈ లక్ష్యాలను సాధించే దిశగా రాష్ట్రప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది.గ్లోబల్ సమ్మిట్ నేపథ్యంలో తెలంగాణ పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. భారత్ ఫ్యూచర్ సిటీ గ్లోబల్ సమ్మిట్ ప్రాంగణంలో మూడంచెల భద్రత ఏర్పాటు చేశామని రాచకొండ సీపీ సుధీర్ బాబు అన్నారు. 6 వేల మంది పోలీసులతో పూర్తి బందోబస్తు ఏర్పాటు చేశామని.. డెలిగేట్స్‌కు పైలట్ వాహనాలను సిద్ధం చేశామని వివరించారు. సమ్మిట్ జరిగే రోజుల్లో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని తెలిపారు. ఇక గ్లోబల్ సమ్మిట్‌కు 50 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామని ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి తెలిపారు. విజిటర్స్ కోసం 10 ప్రాంతాల నుంచి బస్సులు నడిపించబోతున్నామని వెల్లడించారు.

## ఐముక్తేశ్వర స్వామిని దర్శించుచుకున్న మంత్రి సవితమ్మ



పెనుకొండ, **కదిలించే వార్త డిసెంబర్ 07 :** పెనుకొండ: పెనుకొండ పట్టణంలోని పురాతనమైన ఐముక్తేశ్వర స్వామి దేవాలయాన్ని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత శాఖల మంత్రి శ్రీమతి సవితమ్మ శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయాన్ని సందర్శించిన అనంతరం టిడిపి నాయకులు త్రివేంద్ర నాయుడు, కన్నా స్వాములు నిర్వహించిన ఇరుముడి శివమాల మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా భక్తులు ఆలయాల అభివృద్ధి కోసం ఎదురుచూస్తున్న నేపథ్యంలో కూటమి ప్రభుత్వం భారీ స్థాయిలో నిధులు మంజూరు చేసిందని తెలిపారు. ఇటీవల దేవాదాయ శాఖ మొత్తం రూ.5.27 కోట్లు నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధి కోసం ఆమోదించిందని ఆమె వెల్లడించారు. దీనిలో భాగంగా పెనుకొండ పట్టణంలోని ఐముక్తేశ్వర ఆలయ అభివృద్ధికి రూ.3.06 కోట్లు మంజూరు కాగా, ఇందులో రూ.1.06 కోట్లు ఆలయ కమిటీ మ్యాచింగ్ గ్రాంట్‌గా అందజేయనున్నట్లు తెలిపారు. అదే విధంగా, గోరంట్ల మండలంలోని వానవోలు కస్తూరి రంగనాథ స్వామి ఆలయ అభివృద్ధికి రూ.1.90 కోట్లు మంజూరు చేయగా, అందులో రూ.1.52 కోట్లు ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. గోరంట్ల మండలంలోని రాగిమేకులాపల్లిలో ఆంజనేయ స్వామి ఆలయానికి రూ.40 లక్షలు, గంగమ్మ దేవత ఆలయ ప్రాకారం నిర్మాణానికి రూ.40 లక్షలు ప్రభుత్వం అందజేసిందని మంత్రి తెలిపారు. నిధులు మంజూరు చేసి ఆలయాల అభివృద్ధికి దోహదపడుతున్న కూటమి ప్రభుత్వం, దేవాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి గారికి ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## శాంతి భద్రతల పరిరక్షణలో రాజీలేదు

### లింగాల ఎస్సై గా జగదీశ్వర్ రెడ్డి బాధ్యతల స్వీకరణ



లింగాల **కదిలించే వార్త డిసెంబర్ 07 :** శాంతి భద్రతల పరిరక్షణలో రాజీ ధోరణి ఉండబోదని లింగాల ఎస్సై జగదీశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇటీవల జరిగినటువంటి సాధారణ బదిలీల్లో భాగంగా లింగాల ఎస్సైగా ఆయన స్థానభ్రంశం పొందారు. ఆదివారం నూతన ఎస్ఐగా పదవి బాధ్యతల స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో ప్రజలందరి సహాయ సహకారాలతో శాంతి భద్రతల పరిరక్షణకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఎస్సై జగదీశ్వర్ రెడ్డి కి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## చక్రాయపేటలో బాధితులకు భరోసాలి ఇచ్చిన బిటెక్ రవి




చక్రాయపేట **కదిలించే వార్త డిసెంబర్ 07 :** కష్టకాలంలో కార్యకర్తలకు, నాయకులకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ బిటెక్ రవి అన్నారు. వాటిలో భాగంగా ఆదివారం చక్రాయపేట మండలంలో బీటెక్ రవి హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబాషా టిడిపి నాయకులు పర్యటించారు. మండలంలో టీడీపీ కార్యకర్త మరియు ఫీల్డ్ అసిస్టెంట్ అయిన రెడ్డయ్య ఇటీవల మరణించారు. ఈ విషయం తెలుసుకున్న బిటెక్ రవి, మృతుని కుటుంబాన్ని కలిసి పరామర్శించారు. రెడ్డయ్య మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం, కొండారు పల్లె గ్రామానికి వెళ్ళిన బిటెక్ రవి, అక్కడ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన టీడీపీ నాయకుడు పట్టేమ్ అశోక్ ను పరామర్శించారు. అశోక్ ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసి, త్వరగా కోలుకుని తిరిగి ప్రజాసేవలో పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## డల్లాస్ లో లోకేష్ కి ఘన స్వాగతం

## పలికిన భూమిరెడ్డి సాయి శ్రీనివాస్ రెడ్డి



పులివెందుల **కదిలించే వార్త డిసెంబర్ 07 :** అమెరికా డల్లాస్‌లో నిర్వహించిన తెలుగు డయాస్పోరా సమావేశానికి ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ముఖ్యఅతిథిగా పాల్గొనగా తెలుగు నాడు స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూమిరెడ్డి సాయి శ్రీనివాస్ రెడ్డి లోకేష్ కి ఘనంగా స్వాగతం పలికారు. ఏపీ విద్యా ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా చేపట్టిన అమెరికా పర్యటనలో భాగంగా శనివారం ఉదయం డల్లాస్ చేరుకోగా ఎన్నారై టిడిపి శ్రేణులు కూటమి అభిమానులు ఘనస్వాగతం పలికారు. వీటిలో భాగంగానే టిడిపి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి తనయుడు భూమిరెడ్డి సాయి శ్రీనివాస్ రెడ్డి తెలుగు నాడు స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. గత ఎన్నికల్లో కూటమి విజయానికి కృషి చేసినందుకుగాను ప్రవాసాంధ్రులకు ఈ కార్యక్రమంలో నారా లోకేష్ ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రధానమంత్రి పసల్ భీమా గడువు పెంచండి



పులివెందుల **కదిలించే వార్త డిసెంబర్ 07 :** ఈ రబీ సీజన్ కు చేసిన పంటలకు ప్రధానమంత్రి పసల్ భీమా గడువు పెంచాలని వైఎస్ఆర్సిపి కడప జిల్లా రైతు విభాగం ప్రధాన కార్యదర్శి ముత్తుకూరు మస్తాన్ రెడ్డి కోరారు. జిల్లాలో అత్యధికంగా రబీలో బుడ్డశనిగ. మినుము నువ్వులు. జొన్న. వేరుశనగ. పంటలు సాగు చేశారు ప్రధానమంత్రి పసలు భీమా డిసెంబర్ 15వ తేదీ లోపు రైతులు ప్రీమియం చెల్లించాలని జిల్లా వ్యవసాయ అధికారులు తెలిపారు. కానీ రైతులు ఆర్బీకే లకు వెళ్తే అక్కడ అధికారులు మాకు షోయింగ్ సర్టిఫికేట్ ఇచ్చేదానికి పై అధికారులు మాకు ఇంకా చెప్పడం లేదు తెలిపారు. ఇంకా వారం రోజులు గడువు మాత్రమే ఉంది జిల్లాలో లక్షల్లో రైతులు అన్ని పంటలు వేశారు వారం రోజుల్లో ఎలా సాధ్యమవుతుందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అందువలన దయచేసి జిల్లాలో ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడి జనవరి 10 వరకు గడువు పెంచాలని. అలాగే గత సంవత్సరం రబీ సీజన్ పంట బీమా విడుదల చేయాలన్ని వైఎస్ఆర్సిపి రైతు విభాగం రైతుల తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు

## సోషల్ మీడియా జాయింట్ సెక్రటరీ గా

## కొంగనపల్లి విజయ్ కుమార్ నియామకం



పులివెందుల **కదిలించే వార్త డిసెంబర్ 07 :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జాయింట్ సెక్రటరీగా కొంగనపల్లి విజయకుమార్ ఆదివారం నియామకమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి కి, వైఎస్ మనోహర్ రెడ్డి కి, దుష్యంత్ రెడ్డి కి, దేవి రెడ్డి శివశంకర్ రెడ్డికినా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా అన్నారు. నాపై నమ్మకంతో ఈ పదవిని కట్టబెట్టినందుకు పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పని చేస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటసుబ్బయ్య, చెన్నూరు కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ జార్జిరెడ్డి వర్ధంతి వేడుకలు

### వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న వైయస్ విజయమ్మ



పులివెందుల **కదిలించే వార్త డిసెంబర్ 07 :** దివంగత మహానేత వైఎస్సార్ సోదరుడు దివంగత వైఎస్ జార్జిరెడ్డి 26వ వర్ధంతి వేడుకలు ఆదివారం పులివెందులలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణంలోని డిగ్రీ కళాశాల రోడ్డులో ఉన్న వైఎస్సార్ సమాధుల తోటలో వైఎస్ జార్జిరెడ్డి ఘాట్ వద్ద మాజీ ఎమ్మెల్యే వైఎస్ విజయమ్మ, జార్జిరెడ్డి సతీమణి, వైఎస్ సుధీకర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి తో పాటు ఇతర కుటుంబ సభ్యులు ఆయన సమాధికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం ఫాదర్లచే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

## కన్వీనర్లతో సమావేశం

## కడప జిల్లా పార్లమెంటు ఉపాధ్యక్షుడు



పులివెందుల **కదిలించే వార్త డిసెంబర్ 07 :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఉత్తర్వుల మేరకు కడప జిల్లా పార్లమెంట్ ఉపాధ్యాక్షులు, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ తూగుట్ల. రాఘవ రెడ్డి బద్వేలు నియోజకవర్గంలోని కలసపాడు మండలం లో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఐదు బూతులకు 9, 11, 13, 14, 15 సంబంధించిన కన్వీనర్ లను కలిశారు. ఈ సందర్భంగా రాఘవరెడ్డి అక్కడ ఉన్న పరిస్థితులను వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరగబోయే ఎన్నికల నేపథ్యంలో టిడిపి కలసపాడు మండలం అధ్యక్షుడు వెంకటరామి రెడ్డి , మండలం నాయకులను, బూతు కార్యకర్తలను కలిసి బూతులకు సంబంధించిన సమస్యలను వారిని అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తెచ్చే అవి పార్టీ దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ప్రతి ఒక్కరూ సమన్వయంగా పనిచేయాలన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలు గెలుపే ధ్యేయంగా పనిచేయాలన్నారు. కష్టపడి పని చేసే వారిని పార్టీ గుర్తిస్తుందన్నారు.

## వైసిపి పార్టీ సంస్థాగత బలోపేత లక్ష్యంగా ముందుకెళ్లాలి

### గ్రామ అనుబంధ విభాగ కమిటీల సమావేశం




లింగాల **కదిలించే వార్త డిసెంబర్ 07 :** వైఎస్ఆర్సిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి , వైయస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు వై.యస్.ఆర్.సి.పి గ్రామ అనుబంధ విభాగాల కమిటీ పర్యవేక్షణ ఆదివారం లింగాల మండలం కర్ణపాపయపల్లి గ్రామములో వైసిపి లింగాల మండల గ్రామ నాయకులు, సార్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కృష్ణారెడ్డి, బాబు రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, నాగేంద్రారెడ్డి తదితర నాయకుల కార్యకర్తల సమక్షంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి గ్రామ అనుబంధాల కమిటీ సమావేశాలు పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడం, రాబోయే ఎన్నికలకు సన్నద్ధమవడం, వివిధ కార్యక్రమాలపై చర్చించడం వంటి అంశాలపై జరుగుతున్నాయని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో కమిటీలను కూడా వేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో లింగాల మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ యస్ ఐ గా బాధ్యతలు

## చేపట్టిన యస్ ఐ గా విష్ణు నారాయణ



పులివెందుల **కదిలించే వార్త డిసెంబర్ 07 :** పులివెందుల అర్బన్ స్టేషన్ నుండి పులివెందుల ట్రాఫిక్ స్టేషన్ కు బదిలీ అయ్యి ఆదివారంఉదయం ట్రాఫిక్ స్టేషన్ యస్.ఐ విష్ణు నారాయణ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ట్రాఫిక్ సమస్యల పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని వాహనాలకు సంబంధించిన రికార్డులను వాహనదారుల వద్ద ఉంచుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవడం,జరిమానాలు విధించడం జరుగుతుందన్నారు, అనంతరం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఎస్సై విష్ణు నారాయణ కు స్వాగతం పలుకుతూ అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పల్లెనిద్ర కార్యక్రమం

### సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

### రూరల్ సీఐ వెంకటరమణ



లింగాల **కదిలించే వార్త డిసెంబర్ 07 :** జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు పోలీసు అధికారుల 'పల్లె నిద్ర' … పులివెందుల రూరల్, లింగాల పి.ఎస్ పరిధిలోని రామట్లపల్లి గ్రామంలో 'పల్లె నిద్ర' కార్యక్రమంలో సి.ఐ ఎన్. వెంకట రమణ, సిబ్బంది పాల్గొన్నారు. వాటిలో భాగంగా శనివారం రాత్రి లింగాల పోలీస్ స్టేషన్ పరిధిలోని రామట్లపల్లి గ్రామంలో పులివెందుల రూరల్ ఎన్.వెంకట రమణ ఆధ్వర్యంలో శనివారం రాత్రి 'పల్లె నిద్ర' కార్యక్రమాన్ని నిర్వహిస్తూ గ్రామస్తులతో సమావేశం నిర్వహిస్తూ వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. ఇటీవల కాలంలో చాలామంది వ్యక్తులు సైబరు మోసాలకు గురవుతున్నారని, నేరాలు జరుగుతున్న తీరును ప్రజలకు వివరించి, అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి దర్శనముతో సుఖశాంతులు కలగాలి

### యాత్ర సుఖమయం కావాలి




పులివెందుల **కదిలించే వార్త డిసెంబర్ 07 :** పులివెందుల పట్టణ పరిధిలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య ఆయన కుమారుడు శేష సాయి నిఖిల్ లు అయ్యప్ప మాల ధారణ ధరించి మండల కాలం దీక్ష అనంతరం శబరిమల అయ్యప్ప స్వామి దర్శనం తో సుఖశాంతులు కలగాలని శబరిమల యాత్ర గురు స్వామి వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో ఇరుముడి కట్టుకొని శబరిమల యాత్రకు బయలుదేరడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీరామ్ సుబ్బయ్య మాట్లాడుతూ అయ్యప్ప మాలధారణ అనేది 41 రోజుల పాటు భక్తులు ఆత్మశుద్ధి, క్రమశిక్షణతో చేసే ఒక పవిత్రమైన ఆధ్యాత్మిక యాత్ర, ఇది శారీరక, మానసిక నియమాలతో, తులసి లేదా రుద్రాక్ష మాల ధరించి, 'స్వామియే శరణం అయ్యప్ప' అని జపిస్తూ, సంపూర్ణ భక్తితో, సత్కర్మలతో సాగే వ్రతం, దీని ముఖ్య ఉద్దేశం భగవంతుని అనుగ్రహం పొంది, మోక్ష మార్గాన్ని సుగమం చేసుకోవడమే అని తెలియజేస్తూ, శబరిమల అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రతి ఇంటిలో సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలు కలగాలని వేడుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం శ్రేయోభిలాషులు కుటుంబ సభ్యులు శబరిమల యాత్ర సుఖమయం కావాలని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ సుబ్బయ్య సతీమణి లక్ష్మీ అనురాధ సాయి శరణ్య, శేష సాయి జ్ఞానేశ్వర్ కుటుంబ సభ్యులు కుమార్ శ్వేత, స్నేహితులు రమేష్ సోముడు, గంగరాజు, తదితరులు పాల్గొన్నారు

## భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణాలయంలో భాగవత పఠనం.



పులివెందుల **కదిలించే వార్త డిసెంబర్ 07 :** పులివెందులలోని అలవలపాడు రింగ్ రోడ్డు సమీపంలో కొలువై ఉన్న శ్రీకృష్ణుడి ఆలయంలో ఆదివారం భాగవత సప్తాహ పఠనం భక్తిశ్రద్ధలతో కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా శ్రీకృష్ణునికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం భాగవత పండితులు భాగవత పఠనం, భగవద్గీత చదవడం తదితరాలపై అవగాహన కల్పించారు. అనంతరం వారు భగవద్గీత శ్లోకాలు, భగవద్గీత సారాంశం గురించి వివరించారు. అలాగే భాగవత పఠన శ్రవణ యజ్ఞం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు భాగవతా పండితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగవత భక్త సమాజ మండలి సభ్యులు, భక్తులు ఆలయ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు



సింహాద్రిపురం **కదిలించే వార్త డిసెంబర్ 07 :** సింహాద్రిపురం అంకాలమ్మ గూడూరులో కొలువై ఉన్న అంకాలమ్మ తల్లికి ఆదివారం ప్రత్యేక పూజలు ఆలయ ప్రధాన అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం ఉదయాస్తమాన అమ్మవారికి పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, కుంకుమార్చన, తదితర పూజా కైకర్యాల అనంతరం పట్టు వస్త్రాలతో అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి ఆశీస్సులు అందుకొని మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందని, ప్రతి ఆదివారం ఆలయానికి వస్తున్నటువంటి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక చర్యలు ఏర్పాటు చేస్తూ జాగ్రత్తలు వహిస్తున్నామని తెలిపారు. అనంతరం ఆలయ నిర్వహణ ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు ఎండోమెంట్ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంకాలమ్మ తల్లికి విశేష పూజలు

### ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చినాంకాలమ్మ తల్లి



పులివెందుల **కదిలించే వార్త డిసెంబర్ 07 :** పులివెందల పట్టణం పార్నపల్లి రోడ్డు సమీపంలో నడిబొడ్డున కొలువై ఉన్న అంకాలమ్మ తల్లికి ఆదివారం ప్రత్యేక పూజలు ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం ఉదయాస్తమాన అమ్మవారికి పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, కుంకుమార్చన, తదితర పూజా కైకర్యాల అనంతరం పట్టు వస్త్రాలతో అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ బ్యాటరీ ప్రసాద్ మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి ఆశీస్సులు అందుకొని మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందని, ప్రతి ఆదివారం ఆలయానికి వస్తున్నటువంటి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక చర్యలు ఏర్పాటు చేస్తూ జాగ్రత్తలు వహిస్తున్నామని తెలిపారు. అనంతరం ఆలయ నిర్వహణ ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు ఎండోమెంట్ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## యువజన విభాగం రాష్ట్ర సంయుక్త

## కార్యదర్శి గా సుంకర రవి కుమార్



పులివెందుల **కదిలించే వార్త డిసెంబర్ 07 :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గా సుంకర రవి కుమార్ నియామకం అయినట్లు పార్టీ శ్రేణులు తెలిపారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన వైసీపీ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డికి పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డికి దుష్యంత్ రెడ్డికి దేవి రెడ్డి శివ శంకర్ రెడ్డి కి ముందుగా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం వైఎస్ అవినాష్ రెడ్డి ని కలిసి దుశ్శాలువ తో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేస్తూ, వైసిపి పార్టీ తనకు అప్పగించిన బాధ్యతలను ప్రతి ఒక్కరూ సమిష్టిగా కలుపుకొని పని చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వేమలలో ఎస్సీ కాలనీ ఏర్పాటుకు సహకరించండి

### సమస్యలపై ముఖ్యమంత్రికి వినతిపత్రం.

### టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథిరెడ్డి



వేముల **కదిలించే వార్త డిసెంబర్ 07 :** టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం సీఎం చంద్రబాబు నాయుడిని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథిరెడ్డి కలిశారు. వాటిలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్థసారథిని ఆప్యాయంగా పలకరించారు. అనంతరం పులివెందుల నియోజకవర్గ సంబంధించిన సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా వేముల మండలంలోని ఎస్సీ కాలనీ ఏర్పాటు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ విషయంపై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించి ఎస్సీ కాలనీ నిర్మాణానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## 10న పౌర చైతన్య వేదిక రాష్ట్ర సదస్సు




తిరుపతి ప్రతినిధి **కదిలించే వార్త డిసెంబర్ 07 :** అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా డిసెంబర్ 10వ తేదీ ఉదయం 10 గంటలకు తిరుపతి ఆఫీసర్స్ క్లబ్ హాలులో పౌర చైతన్య వేదిక రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామని ఆదివారం తిరుపతి ప్రెస్ క్లబ్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సదస్సుకు ప్రముఖ ఆర్థిక రాజకీయ విశ్లేషకులు డాక్టర్ పరకాల ప్రభాకర్ కీలకోపన్యాసం చేస్తారని, పౌర చైతన్య వేదిక తిరుపతి జిల్లా అధ్యక్షులు వాక ప్రసాద్ అధ్యక్షతన సదస్సు జరుగుతుందన్నారు. విద్య, వైద్య రంగాలను కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పడం వలన సామాన్యులకు అవి అందడం లేదన్నారు. దళిత బలహీన వర్గాల మీద జరుగుతున్న దాడులను ప్రభుత్వం అరికట్టాలని, ప్రచార ప్రసార మాధ్యమాల్లో పెరిగిపోతున్న హింస, అశ్లీలతను, వాతావరణ అరికట్టాలన్నారు. ఆయుధ వ్యాపారానికి వ్యతిరేకంగా పోరాడుతూ ప్రపంచశాంతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ పౌర చైతన్య వేదిక సదస్సులో నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకుంటామన్నారు. ఈ సమావేశంలో పౌర చైతన్య వేదిక తిరుపతి జిల్లా అధ్యక్షులు వాకా ప్రసాద్, తిరుపతి జిల్లా కార్యదర్శి ఏఎన్ పరమేశ్వర రావు, కోశాధికారి హరీష్, తిరుపతి జిల్లా గౌరవ అధ్యక్షులు రాఘవ శర్మ,కార్యవర్గ సభ్యులు ఆర్. షరీఫ్, పాల్గొన్నారు.

## మనవాల శ్రీ రాజుకు మహానటి సావిత్రి జాతీయ పుష్కరం




తిరుపతి ప్రతినిధి **కదిలించే వార్త డిసెంబర్ 07 :** జిల్లా కేంద్రమైన చిత్తూరు పట్టణంలో ప్రముఖ ఆధ్యాత్మిక సాంస్కృతిక సంస్థ భారతీయ రచయితల సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం గాయకులకు కవులకు మహానటి సావిత్రి జాతీయ పురస్కారాలను అందజేశారు. జానకారపల్లి సమీపంలోని రేణుక కళ్యాణ మండపంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రముఖ కవి రచయిత మునేంద్రబాబు అధ్యక్షతన జరిగింది. మహానటి సావిత్రి 90వ జయంతిని పురస్కరించుకొని ఈ కార్యక్రమం నిర్వహించారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మర్రిపూడి దేవేంద్రరావు సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు గాయకులు సావిత్రి నటించిన చిత్రాలలోని పాటలను వినసొంపుగా గానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత గాయకుడు కవి మనవాళ్ళ శ్రీ రాజు పాల్గొని సావిత్రి నటించిన పలు చిత్రాల్లోని పాటలు పాడారు అనంతరం సంస్థ గాయకులను మహానటి సావిత్రి జాతీయ అవార్డుతో సత్కరించారు మేమెంటో సర్టిఫికెట్ సాలువతో సత్కరించారు ఈ కార్యక్రమంలో చోట గోవిందం జగదీష్ రాధా కోటీశ్వర్ మొదలయ్య తదితరులు పాల్గొన్నారు చిత్తూరులోని భారతీయ రచయితల సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం జరిగిన మహానటి సావిత్రి 90వ జయంతి సందర్భంగా ప్రముఖ పాత్రికేయుడు కవిత యూట్యాబ్ హీరో మనవారు యూట్యాబ్ హీరో మనవాల శ్రీరాజును మహానటి సావిత్రి జాతీయ పురస్కారంతో సత్కరిస్తున్న దృశ్యం

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో
# పరిశుభ్రత - పచ్చదనము కార్యక్రమం
### ప్రతి వ్యక్తి పరిసరాల పరిశుభ్రత పాటించాలి







పులివెందుల రూరల్ **కదిలించే వార్త డిసెంబర్ 07 :** పులివెందుల మండలం.స్థానిక నల్లపురెడ్డి పల్లె గ్రామం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో పరిశుభ్రత మరియు పచ్చదనము కార్యక్రమం పులివెందుల మహిళా డిగ్రీ కళాశాల వారి నేషనల్ సర్వీస్ స్కీమ్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన యోగి వేమన యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ క్యాంపు కోఆర్డినేటర్ వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ డిగ్రీ కళాశాల విద్యార్థులతో గ్రామాలలో ప్రజలు మమేకమై కార్యక్రమం నిర్వహించడం గర్వంగా ఉందని అన్నారు.ఆహ్వానితులుగా విచ్చేసిన స్థానికులు రిటైర్డ్ డి ఈ నారాయణ రెడ్డి మాట్లాడుతూ డిగ్రీ కాలేజీ విద్యార్థుల పరిశుభ్రత పచ్చదనం కార్యక్రమం లో భాగస్వామ్యం కావడం గర్వంగా ఉన్నదని ప్రతి వ్యక్తి పరిసరాల పరిశుభ్రత పాటించాలని అన్నారు. డి ఆర్ డి ఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ ఆంజనేయులు భారత దేశ వ్యాప్తంగా జాతీయ సేవ పథకం లో విద్యార్థులు పాల్గొని గ్రామాలలో సేవ చేయడం ద్వారా ప్రజలలో చైతన్యం వస్తుందని,విద్యార్థి ఒక సామాజిక బాధ్యతగా సమాజ సేవ చేయడం గర్వించదగ్గ విషయం అన్నారు.విద్యార్థి దశలో సమాజం పట్ల ఒక సామాజిక బాధ్యతతో జాతీయ సేవ పథకం లో భాగస్వామ్యం కావడం ద్వారా విద్యార్థులలో, పట్టుదల, ఐకమత్యము కఠినమైన పనులను నేర్చుకునే స్వభావము విద్యార్థుల మధ్య సోదర భావము, పోటీ తత్వం,ఒక పనిని అంకితభావంతో ప్రణాళిక ప్రకారం పనిని పూర్తి చేయడము అలవడుతుందని తద్వారా వ్యక్తిత్వ వికాసం జరిగి మానసిక వికాసం, వ్యక్తి గత అభివృద్ధి చెందుతారని తెలిపారు. ఈ కార్యక్రమం లో మహిళా డిగ్రీ కాలేజీ విద్యార్థినిలు గ్రామస్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పత్తి సరోజమ్మ వర్ధంతి.. పేదలకు దుప్పట్లు పంపిణీ చేసిన కుటుంబ సభ్యులు



అనంతపురం, **కదిలించే వార్త డిసెంబర్ 07 :** జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, పుట్టపర్తి నియోజకవర్గ ఇన్చార్జి, ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ మాతృమూర్తి ప్రథమ వర్ధంతి సందర్భంగా పత్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా శనివారం నగరంలో వివిధ ప్రాంతాల్లో ఆరుబయట నిద్రిస్తున్న పేదలకు చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వైద్య మరియు పారామెడికల్ విద్యార్థినులకు శక్తి యాప్ మీద అవగాహన సదస్సు



అనంతపురం, **కదిలించే వార్త డిసెంబర్ 07 :** విద్యార్థినుల భద్రతకు శక్తి యాప్ రక్షణ కవచం శక్తి యాప్ బాలికల రక్షణకు ఆపద సమయంలో ఎంతగానో ఉపయోగపడుతుందని శక్తి యాప్ ఆవశ్యకత, వినియోగం గురించి అనంతపురం మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి మహబూబ్బాషా గారు చక్కగా వివరించారు. మహిళలు చిన్నారులపై జరిగే నేరాలు సైబర్ మోసాలపై డయల్ 100,112, చైల్డ్ లైన్ 1098, గృహహింస 181, మహిళల వేధింపులు 1091, సైబర్ టోల్ ఫ్రీ 1930, సైబర్ మిత్ర సంబంధిత పోలీసు వారిని తక్షణమే సంప్రదించి పోలీస్ వారు అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థిని తమ సెల్ ఫోన్లో ప్లే స్టోర్ నందు ఈ యాప్ డౌన్లోడ్ చేసుకొని వ్యక్తిగత వివరాలు ఫోన్ నెంబర్లతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఎస్ ఓ ఎస్ బటన్, డయల్ 100/112 నెంబర్ ద్వారా ఫిర్యాదు చేసిన వెంటనే పది నిమిషాల్లో మీ చెంతకు సంబంధిత పోలీస్ అధికారులు చేరుకొని మీ యొక్క సమస్యను ఆపదను పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ సందర్భంగా పి సి పి ఎన్ డి టి ఆక్ట్, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ఈవ్ టీజింగ్, పిల్లల మీద లైంగిక వేధింపులు, చైల్డ్ మ్యారేజెస్ మీద అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపర్ఇంటెండెంట్ డా.కే. ఎల్ సుబ్రహ్మణ్యం, డా. జి హేమలత, స్టాఫ్ నర్స్ లత, భాగ్యరాణి, నరేష్, శోభ, కృష?వేణి, సరోజ, 400 మంది మెడికల్, పారామెడికల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## సంపద సృష్టి అంటే కాలేజీలు ప్రైవేట్ వారికీ కట్టబెట్టడమా:

- పిపిపి విధానానికి వ్యతిరేకంగా గుంతకల్లు'లో విద్యార్థులతో సంతకాల ఉద్యమం
- బహుజన విద్యార్థుల అభివృద్ధికి మోకాలడ్డు వేస్తున్న కూటమి ప్రభుత్వం
- కాలేజీలు కట్టడానికి డబ్బు లేదంటూ వ్యర్థంగా డబ్బుని వృధా చేస్తున్న సర్కార్
- వైస్సార్సీపీ ఆధ్వర్యంలో కోటి సంతకాలతో కూటమి తిరుని ఎండగడుతాం
- త్వరలో విద్యార్థుల పోరుబాటతో త్వరలో కూటమి ప్రభుత్వాన్ని నిలదీసే కార్యక్రమం





అనంతపురం జిల్లా/గుంతకల్లు, **కదిలించే వార్త డిసెంబర్ 07 :** వైస్సార్సీపీ పిలుపు మేరకు వైస్సార్సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంశీ యాదవ్,నియోజకవర్గ అధ్యక్షులు నక్కా నారప్ప ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం గుంతకల్లు పట్టణంలో పలు కళాశాలల్లో విద్యార్థుల మద్దతుతో నిర్వహించడం జరిగింది కార్యక్రమంకి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ పాల్గొన్నారు వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పిపిపి విధానానికి వ్యతిరేకంగా మెడికల్ కళాశాలల ప్రైవేటికరణ చేసే నిర?యాన్ని రద్దు చేయాలనీ గవర్నర్ కి విద్యార్థులతో సంతకాలు చేపిస్తు విద్యార్థులకి అవగాహన కార్యక్రమంని వారు నిర్వహించారు వారు మాట్లాడుతూ విద్యని వ్యాపారంగా మార్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అలాంటి నిర?యానికి వ్యతిరేకంగా విద్యార్థులు మద్దతుగా నిలవాలని విద్యార్థులకి వారు పిలుపునిచ్చారు,కూటమి విద్య మీద చేస్తున్న కుట్రలను త్రిప్పి కొట్టాలని కూటమి ప్రభుత్వం నిర?యాన్ని వెనుకకి తీసుకోవాలని కూటమి ప్రభుత్వానికి హితవు పలికారు కార్యక్రమంలో గుంతకల్ పట్టణం ప్రధాన కార్యదర్శి శివ,అంజి,శర్మస్ పవన్, రాహుల్ రెడ్డి, ఫయాజ్,పులి కార్తికేయ, హరీష్,నాగేంద్ర, శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## టీటీడీకి రూ.10 లక్షలు విరాళం



తిరుమల **కదిలించే వార్త డిసెంబర్ 07 :** అమెరికాకు చెందిన ఎన్ఆర్ఐ భక్తుడు శ్రీ శివ ప్రసాద్ ఆదివారం టీటీడీ శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.10, 01,116 విరాళంగా అందించారు

# రూఫ్ టాప్ సోలార్ పనులు వేగవంతం

- : భూసేకరణను త్వరగా పూర్తి చేయండి
- : బీసీల కోసం 21 లక్షల రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్
- : రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్



అనంతపురం, కలెక్టరేట్,**కదిలించే వార్త డిసెంబర్ 07 :** ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో ఎస్సీ, ఎస్టీ గృహ వినియోగదారులకు రూఫ్ టాప్ సోలార్ సిస్టం ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశించారు. అనంతపురంలోని కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శనివారం పీఎం కుసుమ్, పీఎం సూర్యఘర్ పథకం మరియు అన్ని ఎన్ఆర్ఈడిసిఏపి ప్రాజెక్టులు, వివిధ పథకాలపై ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి, అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, నెడ్ క్యాప్ మేనేజింగ్ డైరెక్టర్ కమలాకర్ బాబు, ఎపిఎస్పిడిసిఎల్ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ ఐటి) పి.అయూబ్ ఖాన్ తదితరులతో సమీక్షా సమావేశాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నిర్వహించారు. - ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో 7.48 లక్షల ఎస్సీ/ఎస్టీ గృహ విద్యుత్ వినియోగదారులకు వచ్చే ఏడాది మార్చిలోగా ఫీజిబిలిటీ ఉన్న గృహాలపై రెండు కిలోవాట్ల చొప్పున మొత్తం 415 మెగావాట్ల సామర్థ్యంతో రూఫ్ టాప్ సోలార్ పనులను పూర్తిచేయాలని ఆదేశించారు. సోలార్ ప్యానల్స్ ను అమర్చిన వెంటనే ఎటువంటి జాప్యం లేకుండా నెట్ మీటర్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో పీఎంకుసుమ్ పథకం కింద 610 మెగావాట్ల సామర్థ్యంతో 1.36 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు సోలార్ విద్యుత్ పనులను పూర్తి చేయాలన్నారు. ఫీడర్ సోలరైజేషన్ పథకం కింద అనంతపురం సర్కిల్ పరిధిలోని 20 ప్రాంతాల్లో 498 ఎకరాల ప్రాంగణంలో 111 మెగావాట్ల సామర్థ్యంతో సోలార్ ప్లాంట్ ల ఏర్పాటుకు సంబంధించి భూసేకరణను వేగవంతం చేయాలని అనంతపురం జిల్లా అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పీఎం సూర్యఘర్ పథకం కింద అనంతపురం జిల్లాలో 35.7 మెగావాట్ల సామర్థ్యంతో 17,870 గృహాలకు రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్ ను ఏర్పాటు చేయాలని, ఈ పనులను వచ్చే ఏడాది మార్చిలోగా పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 21 లక్షల బీసీ గృహాలకు రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్ ను అమర్చనున్నట్లు తెలిపారు. పీఎం ఈ-డ్రైవ్ పథకం కింద వెహికల్ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని కోరారు. అలాగే ప్రస్తుతం జరుగుతున్న విద్యుత్తు పంపిణీ పునర్వ్యవస్థీకరణ పథకం (ఆర్.డి.ఎస్.ఎస్) కింద పనులను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గారు రాష్ట్రంలో క్లిన్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీ, పవన విద్యుత్, సోలార్ విద్యుత్ లాంటి పర్యావరణ హిత విద్యుత్ ను ప్రోత్సహిస్తూ ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తున్నారని, ఇందుకనుగుణంగా నిర్దేశిత గడువులోగా కేటాయించిన లక్ష్యాలను పూర్తిచేయాలన్నారు.

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళి :

- డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని అనంతపురం జిల్లా కలెక్టరేట్ లోని మినీ కానారేన్స్ హాల్ లో సమీక్షా సమావేశం ప్రారంభానికి ముందు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. విజయానంద్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సమాజానికి ఆయన అందించిన సేవలను కొనియాడారు. - ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి, అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, నెడ్ క్యాప్ మేనేజింగ్ డైరెక్టర్ కమలాకర్ బాబు, ఎపిఎస్పిడిసిఎల్ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ ఐటి) పి.అయూబ్ ఖాన్, చీఫ్ జనరల్ మేనేజర్లు జే.రమణాదేవి, ఎం, ఉమాపతి, ఏపీఎస్పీడీసీఎల్ జనరల్ మేనేజర్ వి.విజయన్, అనంతపురం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ శేషాద్రి శేఖర్, డిఆర్ఓ ఏ.మలోల, ఆర్డీఓలు కేశవ నాయుడు, వసంతబాబు, ఏబీవీఎస్బి శ్రీనివాస్, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, నెడ్ క్యాప్ పిడి శివశంకర్, డెవలప్మెంట్ అధికారి కిషోర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

- : ఈనెల 08వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ
- : జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



\- ఈనెల 08వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో

అనంతపురం, కలెక్టరేట్, **కదిలించే వార్త డిసెంబర్ 07 :** మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. - అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

**ఈనెల 08వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ :**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

ఈ నెల 8 వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ
జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలిలి
జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్




తిరుపతి కలెక్టరేట్ **కదిలించే వార్త డిసెంబర్ 07 :** మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ నెల 8 వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ ఈ నెల 8 వ తేదీన సోమవారం తిరుపతి కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు ఎండార్స్మెంట్ ను వాట్సఅప్ లో పంపిస్తున్నామని ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

# డా.బి.ఆర్. అంబేద్కర్ గారి 69 వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులుఅర్పిస్తున్న

డా.సామ్రాట్ కే.బి.మధు మాదిగ
యమ్. ఆర్. పి. ఎస్.,యమ్. ఎస్. పి. జాతీయ నాయకులు



ధర్మవరం, **కదిలించే వార్త డిసెంబర్ 07 :** ధర్మవరం.ప్రపంచ మేధావి భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అరువై తొమ్మిది వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘనమైన నివాళులర్పించిన డా. సామ్రాట్ కే. బి. మధు మాదిగ,యమ్. ఆర్. పి. ఎస్. యమ్. ఎస్. పి. జాతీయ నాయకులు డా. బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇంచార్జ్, అలాగే జిల్లా, మండల కమిటీ, న్యామద్దాల గ్రామ పట్టా దారులు పాల్గొన్నారు

**న్యామద్దలలో మాదిగలకు ఇచ్చిన నివాస స్థల పట్టాలు మాదిగలకే ఇవ్వాల**

**-డా.సామ్రాట్ కే బి మధు మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జాతీయ నాయకులు యమ్. ఆర్. ఓ. కి డిమాండ్ చేశారు**

1986-87 వ సంవత్సరంలో సర్వేనెంబర్ : 596/1-ఏ లోని ఆరు ఎకరాల భూమిని ప్రభుత్వం మాదిగలకు ఇంటి నివాసం కొరకు కేటాయించినది ఆ సందర్భంగా దాదాపుగా నూటా ఇరువై కుటుంబాలకు ఇంటి నివాస స్థల పట్టాలు మంజూరు చేయడం జరిగింది.ఆ తర్వాత ఇంకా కొంత స్థలం మిగిలి ఉన్నందున అది కూడా మాదిగలకే ఇవ్వాలని న్యామద్దల గ్రామ మాదిగలు అప్పట్లో ఉన్నతాధికారుల చుట్టూ తిరిగి విసిగెత్తిపోయారు ఆ స్థలంలో యాష్టి/బిసి లకు ఇరువై తొమ్మిది మందికి బోయ కులానికి చెందిన కొంతమంది 1990/92లో ఆ స్థలాన్ని పట్టాలు తెచ్చుకోవడం జరిగింది రెవెన్యూ అధికారుల ద్వారా ఆ విషయం తెలూసుకొన్న మాదిగలు మాదిగ పెద్దలు వెంటనే ఆర్డీవో ఆపై అధికారుల ఆధ్వర్యంలో మాదిగల కోసం ఏర్పాటుచేసిన ఆరెకరాల స్థలంలో స్టీ/బీసీ బోయలకు ఇచ్చిన వాటిని రికార్డుల నుండి తొలగించే విధంగా చేసి బోయల కు ఇచ్చినటువంటి ఇరువై తొమ్మిది పట్టాలను ఆర్. సి(జి) 3457/91,14/06/1994 ప్రకారం క్యాన్సిలేషన్ చేయడం జరిగింది . ఆ తర్వాత మిగిలిన స్థలం లో మరో ముప్పై మంది మాదిగ లకు పట్టాలు.యమ్. ఆర్. ఓ మంజూరు చేశారు బోయలు తెచ్చుకున్న పట్టాలను క్యాన్సల్ చేయిస్తారా అని బోయలు మాదిగలపై కక్షగట్టి ఆ నివాసస్థలములోకి రానివ్వకుండా మాదిగలపై తరచూ దాడులు చేస్తున్నారు ఈ విషయమై పలుమార్లు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది ఆ తర్వాత నిన్నటి రోజున అనగా నాలుగవ తేదీ డిసెంబర్ 2025న కొంతమంది బోయలు దౌర్జన్యంగా రౌడీయిజంతో మీకు దిక్కున చోట చెప్పుకోండి అని ప్రగల్బాలు పలుకుతూ మాదిగలకు ఇచ్చిన పట్టాల స్థలంలో జెసిబి తో చదును చేస్తుండగా తెలుసుకున్న మాదిగలు వెంటనే జెసిబి లకు అడ్డం వెళ్లి ఈ స్థలము మాదిగల కోసం కేటాయించినది బోయలకు సంబంధం లేదుఅని మాకు కేటాయించిన స్థలంలోకిబోయలు రాకూడదు అని తెలియజేయడం జరిగింది ఈ విషయాన్ని చెన్నె కొత్తపల్లి ఎమ్మార్వో కి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాదిగలకు చెందిన పట్టా స్థలాలు మాదిగలకే దక్కాలి అని ఒక మెమొరాండం అందజేసి యమ్. ఆర్. ఓ. తో చర్చించడంజరిగింది అందులకు ఎమ్మార్వో సానుకూలంగా స్పందించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ సామ్రాట్ కే బి మధు మాదిగ మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జాతీయ నాయకులు జిల్లా నాయకులు హెచ్.గంగాధర మాదిగ దబ్బల నరసింహులు మాదిగ, ఆదినారాయణ మాదిగ జిల్లా ప్రధాన కార్యదర్శి రేకులకుంట రామాంజి,జిల్లా మహిళా అధ్యక్షు లు స్వతంత్ర కుమారి మాదిగ, మరియు పట్టాదారులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## గుంతకల్లు నియోజకవర్గ యాదవుల ఆత్మీయ సమ్మేళనం..



గుత్తి,**కదిలించే వార్త డిసెంబర్ 07 :** గుత్తి: పట్టణంలోని తాడపత్రి రోడ్డు వద్ద ఉన్న శ్రీకృష? మందిరం ఆవరణలో గుంతకల్లు నియోజకవర్గ స్థాయి యాదవుల ఆత్మీయ సమ్మేళనం జిల్లా అధ్యక్షుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో యాదవుల ఐక్యత మరింత బలపడాలని నాయకులు పిలుపునిచ్చారు.సమావేశంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు యాదవులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో యాదవ అభ్యర్థులు స్వతంత్రులుగా బరిలోకి దిగిపోయి విజయం పరాజయాలను ప్రభావితం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రామకృష? యాదవ్, జాతీయ ప్రధాన కార్యదర్శి లాయర్ రాజశేఖర్ యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణ స్వామి యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరసింహులు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ యాదవ్, రాష్ట్ర యాదవ సంక్షేమ సంఘం డైరెక్టర్ ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, గుత్తి మండల యాదవ సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు యాదవ్, రాష్ట్ర యువజన కార్యదర్శి గురు ప్రసాద్ యాదవ్, గుత్తి మున్సిపాలిటీ వైస్ చైర్పర్సన్ వరలక్ష్మి యాదవ్, మహిళా ఉపాధ్యక్షురాలు రాధా యాదవ్, ఉపాధ్యక్షులు శంకర్ మహదేవ్, నంద్యాల శ్రీనివాసులు, అశోక్, తిరుపాల్, వీరాంజనేయులు, నంద్యాల ఆది రెడ్డి యాదవ్, నరసింహులు, ఇసురల్లపల్లి కిట్ట, సెక్రెటర్లు సూర్యనారాయణ, బలరాముడు, మెకానిక్ రాము మాధవయ్య, ట్రెజరర్లు చిన్న ఓబయ్య యాదవ్, ఓబులరాజు ఓబులప్ప, అలాగే నియోజకవర్గంలోని యాదవ బంధుమిత్రులు భారీగా పాల్గొన్నారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

అయ్యప్ప దీక్ష విరమణ అనంతరం నేరుగా తిరుమలకు వెళ్లిన ఎమ్మెల్యే

పలు కార్పొరేషన్ డైరెక్టర్లతో కలిసి స్వామి వారి దర్శనం

శ్రీవెంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్ష



అనంతపురం,**కదిలించే వార్త డిసెంబర్ 07 :** అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. 41రోజుల పాటు అయ్యప్ప దీక్షలో ఉన్న ఎమ్మెల్యే.. హైదరాబాద్ లో ఇరుముడి కట్టుకుని శబరిమలకు వెళ్లారు. సన్నిధానంలో ఇరుముడి సమర్పించి అయ్యప్పస్వామిని దర్శించుకున్నారు. అనంతరం అక్కడి నుంచి నేరుగా తిరుమలకు వచ్చారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి చెందిన పలువురు కార్పొరేషన్ డైరెక్టర్లు, శ్రేయోభిలాషులతో కలిసి స్వామి వారిని దర్శించుకున్నారు. అర్చకులు ఎమ్మెల్యేకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈసందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అయ్యప్ప దీక్ష అనంతరం తిరుమలకు వచ్చి స్వామి వారిని దర్శించుకుంటుంటాని.. అందులో భాగంగా ఈసారి కూడా స్వామి వారిని దర్శించుకున్నానన్నారు. అయ్యప్ప, వెంకటేశ్వరస్వామి ఆశీస్సులతో దీక్ష ముగిసిందన్నారు. మండలం రోజులకు పైగా అయ్యప్ప దీక్షలో ఉండటం ఎంతో మానసిక ప్రశాంతతనిచ్చిందన్నారు. ఆ స్వామి వారి క ృపా, కటాక్షాలు ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్షించారు. శ్రీవారిని దర్శించుకున్న వారిలో పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పోతుల లక్ష్మీనరసింహులు, పరమేశ్వర్, బెస్త పవన్, టిడిపి నాయకులు తదితరులు ఉన్నారు.

# ISO చే గుర్తింపు పొందిన సాహిత్య సంస్థచే కుంచె శ్రీ కి సత్కారం

అంతర్జాతీయ సాహిత్య సాంస్క ృతిక సేవా సంస్థ, ఉషోదయా ఫౌండేషన్ వారి జాతీయ కవిసమ్మేళనం, సినీ సంగీత విభావరి.



అనంతపురం, **కదిలించే వార్త డిసెంబర్ 07 :** హిందూపురంలో అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ మరియు ఉషోదయా ఫౌండేషన్ వారు నిర్వహించిన జాతీయ కవి సమ్మేళనంలో కవి, రచయిత, నవలాకారుడు, చిత్రకారుడు, ఉపాధ్యాయుడు కుంచెశ్రీ ని జ్ఞాపిక,శాలువ ప్రశంసా పత్రంతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కుంచెశ్రీ రచించిన మనమధ్యన మనిషి కవిత్వ పుస్తకంలో నుండి "బుర్రకథ" అనే కవితాగానం చేశారు. అనంతరం కవి కుంచెశ్రీ కవితను పలువురు మెచ్చుకొని అభినందించారు. అనంతపురం జిల్లా కవులైన లీలా మనోహర్, ఆకుల రఘురామయ్య, మధురశ్రీ, నాగముని,పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి సినీనటుడు నందమూరి బాలక ృష? పి. ఎ.,వీరయ్య, హిందూపురం మున్సిపల్ ఛైర్మన్ డి.ఇ. రమేష్ ఎం.ఇ.ఓ డాక్టర్ గంగప్ప సార్, డా. ధనశి ఉషా రాణి అతిథులుగా విచ్చేశారు. కార్యక్రమం దిగ్విజయంగా జరిగింది.

# జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

సమాజంలో శాంతి భద్రత కోసం సక్రమ ప్రవర్తన ఎంత ముఖ్యమో అవగాహన కల్పించిన ఆయా పోలీసులు






అనంతపురం, క్రైమ్, **కదిలించే వార్త డిసెంబర్ 07 :** జిల్లా వ్యాప్తంగా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాల మేరకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో రౌడీషీటర్లకు ప్రత్యేక కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించారు. పోలీసు స్టేషన్ పరిమితులలో పోలీసులు రౌడీషీటర్లను పిలిపించి, సమాజంలో శాంతి%--%భద్రత కోసం సక్రమ ప్రవర్తన ఎంత ముఖ్యమో అవగాహన కల్పించారు. కౌన్సెలింగ్‌లో పాల్గొన్న అధికారులు రౌడీషీటర్లను హెచ్చరిస్తూ భవిష్యత్తులో ఎలాంటి అక్రమ, అసాంఘిక కార్యకలాపాల్లో పాల్గొనకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్యాంగ్ యాక్టివిటీలు, మద్యం%--%మత్తు పదార్థాల దుర్వినియోగం, దౌర్జన్యాలు వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసు అధికారులు స్పష్టం చేశారు. సమాజంలో గౌరవప్రదమైన స్థానాన్ని సంపాదించుకునేలా సానుకూల దిశగా సాగాలని అధికారులు ప్రోత్సహిస్తూ సూచనలు చేశారు.

# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

ఈనెల 08వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురం, కలెక్టరేట్, **కదిలించే వార్త డిసెంబర్ 07 :** మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

**ఈనెల 08వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ :**



ఈనెల 08వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సఅప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పీవీకెకె ఇంజినీరింగ్ కళాశాలలో స్పోర్టెక్% 25 క్రీడా మహోత్సవం అంగరంగ వైభవంగా ముగింపు









అనంతపురం, విద్య, కదిలించే వార్త డిసెంబర్ 07 : అనంతపురం, రుద్రంపేట: పీవీకెకె ఇంజనీరింగ్ కళాశాల (అటానమస్) లో మూడు రోజుల పాటు జోష్‌గా సాగిన ఇంటర్ జూనియర్ కళాశాలల క్రీడా మహోత్సవం25" నిన్న రాత్రితో అంగరంగ వైభవంగా ముగిసింది. వందలాది మంది విద్యార్థులు పాల్గొన్న ఈ క్రీడలు ఉత్తేజభరితంగా కొనసాగి విద్యార్థుల్లో పోటీ శక్తిని మరింతగా పెంచాయి. ముగింపు సందరరేగా జరిగిన బహుమతి ప్రదానోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అడిషనల్ ఎస్పీ యర్లగడ్డ ప్రసాద్ విజేతలకు పతకాలు, ట్రోఫీలు ప్రధానం చేశారు. అన్ని విభాగాల్లో గెలుపొందిన విద్యార్థులను అభినందిస్తూ ఆయన మాట్లాడుతూ, "క్రీడలు జీవితాన్ని తీర్చిదిద్దే శక్తి. టీమ్ వర్క్, క్రమశిక్షణ, లీడర్షిప్ వంటి గుణాలను క్రీడల ద్వారా నేర్చుకోవాలి. చదువుతో పాటు క్రీడలను రెండింటినీ సమానంగా అభివ ృద్ధి చేసుకున్న విద్యార్థులే భవిష్యత్తులో ముందంజలో ఉంటారు" అని సూచించారు. స్పోర్టెక్%--2ఖ%25 ముగింపున సందరరేగా శ్రీ బాలాజీ విద్యా సంస్థల చైర్మన్ డా. కిషోర్ పల్లె మాట్లాడుతూ, "ప్రతి ఏటా క్రీడా వసతులను మరింత విస్తరించి, జాతీయ%--%అంతర్జాతీయ స్థాయిలో రాణించే అథ్లెట్ల తయారీని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో మా కళాశాల ముందుకు సాగుతోంది. విద్యార్థుల్లో ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో క్రీడలు కీలకం" అని తెలిపారు.

**కళాశాల ప్రిన్సిపాల్ డా. రమేష్ బాబు మాట్లాడుతూ,**

"ఈ మూడు రోజులలో విద్యార్థులలో కనిపించిన ఉత్సాహం, క్రీడాసూర్తి నిజంగా అభినందనీయమైనది. ఇది వారికి భవిష్యత్తులో గొప్ప అనుభవంగా నిలుస్తుంది" అని పేర్కొన్నారు. కబడ్డీ, క్రికెట్, బాస్కెట్‌బాల్, వాలీబాల్, అథ్లెటిక్స్‌తో సహా పలు విభాగాల్లో పోటీలు నిర్వహించగా విజేతలు అపూర్వ ప్రతిభను కనబరిచారు. భారీ హర్షధ్వానాల మధ్య పతకాలు, ట్రోఫీలు అందజేయడంతో వేదిక పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. కార్యక్రమంలో కోశాధికారి పల్లె సింధూర, ప్రత్యేకాధికారి ప్రో. శ్రీనివాసులు రెడ్డి, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, డీన్ డా. సంతోష్ కుమార్ రెడ్డి, పీవీకేకే డిప్లొమా ప్రిన్సిపాల్ డా. వైభవ్, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డా. సుబ్బారావు, ఏఓ డా. మనోహర్ రెడ్డి, కన్వీనర్ లు డా.బాలసుబ్రమణ్యం, రవి కుమార్ , ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు. పీవీకెకే క్యాంపస్ మొత్తం విద్యార్థుల కేరింతలతో మారుమోగి, స్పోర్టెక్%--%2క25 ముగింపు కార్యక్రమం అదుతేంగా, సందడిగా, స్మరణీయంగా నిలిచింది.

# లత్తవరం గోవిందప్ప ఆగడాలు ఒకటి, రెండు కాదు బాబోయ్.!

కబ్జాలు, బెదిరింపులు, దాడులు కుల దురహంకారము ఈయన నైజం.

ఇతడిని టిడిపి పార్టీ నుండి బహిష్కరించాలని ప్రజల డిమాండ్.



అనంతపురం, **కదిలించే వార్త డిసెంబర్ 07 :** కుల దురాహంకారం తలకి ఎక్కితే ఎలా ఉంటుందో ఈయన తీరు అలా ఉంటుంది. ఈయన గతంలో ప్రజాప్రతినిధి అప్పటి నుంచి ఈయనను మించిన నాయకుడు లేడని, ఏకంగా లత్తవరం పంచాయతీలో నియోజకవర్గ ప్రజాప్రతినిధికి ఇతనే దిక్కు అన్న ధీమా ఇతనికి పొగరని ఆయన, మరికొందరు చెబుతుంటారు. ఇంతకీ ఈయన ఇప్పుడు ఏం చేశారు అంటే ఇతనికి ఎవడేమైనా పర్లేదు ఈయనకు మర్యాద ఇవ్వడంలో ఎవరైనా బాంచన్ అనాల్సిందే అనే దొరనితో శుక్రవారం ఉరవకొండ లత్తవరం మార్గంలో రోడ్డు మీద ఒక లారీ ఆగి ఉందని గిరిజనుడు లారీ వెనుక తన ద్విచక్ర వాహనాన్ని ఆపారు. అదే సమయంలో వెనకాల వచ్చిన మాజీ సర్పంచ్ గోవిందప్ప అతనికి దారి ఇవ్వలేదని, గ్రామానికి చేరుకున్న తర్వాత ఆ గిరిజడిని తన కారుతో అడ్డగించి అతని పై బూతు పురాణాలతో, అతడి పై దాడి చేయ సాగాడని బాధితుడు తెలిపాడు. వీటి పై టిడిపి మాజీ సర్పంచ్ గోవిందప్ప పై విచారించి కేసు నమోదు చేయాలని బాధితుడు పోలీసులను ఆశ్రయించినట్లు తెలుస్తోంది.

**కబ్జాలు, బెదిరింపులు, దాడులు కుల దురహంకారము ఈయన నైజం.**

ఈయన కన్ను పడితే అది ప్రభుత్వ స్థలమైన వంకలైన, వాగులైన ఈయన వశం కావాల్సిందే. ఈయన కబ్జా లు చేసి చక చక అందులో నిర్మాణాలు చేసేస్తారు. వాటి పై చర్యలు తీసుకుంటే ప్రభుత్వ ఉద్యోగులను కూడా చంపుతానని బెదిరించిన దాఖలాలు కూడా నెలకొన్నాయి. ఇతను ఇప్పటికే అధికారులను, అమాయక ప్రజలను, బలహీనులందరినీ చంపుతానని బెదిరించడం ఈయనకి వెన్నతో పెట్టిన విద్య. ఏకంగా ఇటీవలే లత్తవరం ఉరవకొండ పరిధిలో ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహిస్తే అన్ని ఈయన చెప్పినట్లే నిర్వహించాలని అధికారులను శాసిస్తుంటారు. ఇటీవల ఉరవకొండకు విచ్చేసిన ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మక కార్యక్రమంలో కూడా ఈయన మూర?త్వంతో అధికారులకు ముచ్చెమటలు పట్టించారని అధికారుల ద్వారా తెలిసింది. మరి ఈయన ఆగడాలకు అడ్డుకట్ట వేయాలంటే ఇతను పార్టీ నుండి బహిష్కరించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి

జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ పిలుపు

అనంతపురంలో " డ్రగ్స్ వద్దు బ్రో-సైకిల్ తొక్కు బ్రో "అవగాహన సైకిల్ ర్యాలీ

ముఖ్య అతిథిగా పాల్గొని ర్యాలీని ప్రారంభించి సైక్లింగ్ లో పాల్గొన్న జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్







అనంతపురం, క్రైమ్, **కదిలించే వార్త డిసెంబర్ 07 :** ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఈగల్ విభాగం గౌరవ శ్రీ ఆకే. రవిక ృష? సూచనలు మేరకు... యువతను మత్తు పదార్థాల మాయాజాలం నుంచి దూరంగా ఉంచి, ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవరచే లక్ష్యంతో అనంతపురం నగరంలో "డ్రగ్స్ వద్దు బ్రో సైకిల్ తొక్కు బ్రో" అవగాహన సైకిల్ ర్యాలీ ఈరోజు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అనంతపురం జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ స్వయంగా ర్యాలీని ప్రారంభించి ఆయన సైకిల్ తొక్కుతూ ర్యాలీలో ముందుండసాగారు. ఈ ర్యాలీ జిల్లా పోలీస్ కార్యాలయం నుండి ప్రారంభమై అంబేద్కర్ సర్కిల్ , సప్తగిరి సర్కిల్ , సుభాష్ రోడ్డు, క్లాక్ టవర్ , ఎన్టీఆర్ సర్కిల్ , శ్రీకంఠం సర్కిల్ , పాతవూరు, తాడిపత్రి బస్టాండు, గాంధీబజార్ , సంగమేష్ సర్కిల్ మీదుగా కలెక్టరేట్ వరకు కొనసాగింది. ఈ సందరరేగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడారు. "డ్రగ్స్ ...యువత భవిష్యత్తును దెబ్బతీసే తీవ్రమైన సమస్య. ఈ ర్యాలీ వంటి కార్యక్రమాలు యువతలో అవగాహన పెంచడంతో పాటు, ఆరోగ్యకరమైన అలవాట్లను ప్రోత్సహిస్తాయి" అని అన్నారు. ఆకతాయి తనంగా, కిక్ కోసం తీసుకునే ఈ గంజాయి, మాదక ద్రవ్యాలు మరణానికి తీసుకెళ్తాయని, స్నేహితులు, సహచరులు అడిగారని, ఒత్తిడి నుండి బయటకు రావాలని ఈ డ్రగ్స్ కి అలవాటు పడితే క్రమంగా అది మిమ్మల్ని బానిసలుగా మార్చి, మీ జీవితాలను చిత్తు చేస్తాయని కావున జాగ్రత్త వహించాలన్నారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి తల్లి బాధ్యత తీసుకోవాలని, పిల్లల నడవడికను, ప్రవర్తనను సరిచేయవలసిన బాధ్యత తల్లిదండ్రులపై ఉన్నదని తెలిపారు. ప్రజలు ఫిట్ గా ఉండాలంటే సైకిల్ తొక్కాలని ఎస్పీ గారు పిలుపునిచ్చారు. మంచి శారీరక దారుఢ్యం వలన మనసు ప్రశాంతంగా ఉండి డ్రగ్స్ వంటి వ్యసనాలకు దూరంగా ఉండే అవకాశం ఉందన్నారు. అందువలన యువత సైకిల్ తొక్కే వ్యాయామాన్ని నిరంతరం కొనసాగించాలని సూచించారు. ర్యాలీలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు, క్రీడాకారులు, పోలీసు సిబ్బంది, ఎన్జీవోలు, మరియు స్థానిక యువత పాల్గొన్నారు. మార్గమధ్యంలో యువతకు డ్రగ్స్ ప్రమాదాలు, మానసిక%--%శారీరక ఆరోగ్యంపై దుష్ప్రభావాలు గురించి నిపుణులు సూచనలు ఇచ్చారు. ఎవరైనా గంజాయి వినియోగం, విక్రయం మరియు సరఫరా వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే వెంటనే 1972 టోల్ ఫ్రీ నెంబర్ కి గాని, డయల్ 112 నంబర్ కి గాని, స్థానిక పోలీస్ వారి ద ృష్టికి గానీ తీసుకురావాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పోలీస్ అధికారులు సూచించారు. ఈకార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా, అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావు, మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా, డిటిసి డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, డిస్కవర్ అనంతపురం అనిల్ తో పాటు ( స్వఛ్ఛంద సంస్థలు) ప్రతినిధులు, సి.ఐ లు వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, రాజేంద్రనాథ్ యాదవ్ , జగదీష్ , శేఖర్, ఆర్ ఐ పవన్ కుమార్, ఈగల్ విభాగం సి.ఐ జయపాల్ రెడ్డి, ఆర్ ఎస్ ఐ హనుమంతు, ఆర్ ఎస్ ఐ లు హెూంగార్డ్ ఇన్ఛార్జ్ %ు% రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం సభ్యులు జాఫర్, బాబ్జాన్ , మగ్బూల్, రమేష్ నాయక్ , జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, గాండ్ల హరినాథ్, లక్ష్మినారాయణ, శివ, జిల్లాలోని హెూంగార్డులు, ఏ.ఆర్ పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

# దేశ రక్షణలో సైనికులు, మాజీ సైనికుల త్యాగాలు వెలకట్టలేనివి : జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్

- : ఆదివారం ఉదయం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో.. సాయుధ దళాల పతాక నిధికి తన వంతు విరాళాన్ని హుండిలో వేసి..సాయుధ దళాల పతాక దినోత్సవ వేడుకలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

: ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, నావికాదళం సాయుధ దళాల పతాక నిధికి విరివిగా విరాళాలు అందించండి: జిల్లా కలెక్టర్..

- : జిల్లాలో అర్హులైన మాజీ సైనికులకు, అమరులైన సైనిక కుటుంబాలకు భూ పంపిణీ కోసం చర్యలు చేపట్టాం..




అనంతపురం, కలెక్టరేట్,**కదిలించే వార్త డిసెంబర్ 07 :** దేశ రక్షణలో సైనికులు, మాజీ సైనికుల త్యాగాలు వెలకట్టలేనివని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో.. సాయుధ దళాల పతాక నిధికి తన వంతు విరాళాన్ని హుండిలో వేసి..సాయుధ దళాల పతాక దినోత్సవ వేడుకలను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ప్రారంభించారు. ఈ సందరరేగా ఉమ్మడి జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి.తిమ్మప్ప జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ కు పుష్పగుఛరే అందించి, కలెక్టర్ చొక్కా జేబుపై గౌరవ సూచకంగా ఆర్మీ సాయిధ దళాల పతాక నిధి స్టికర్ ను అతికించి, విరాళాన్ని అందించినందుకు, అర్హులైన మాజీ సైనికులకు భూమి కేటాయింపుకు చర్యలు చేపట్టినందుకు కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు. గత సంవత్సరం జిల్లాలో దాతల నుండి సాయిధ దళాల పతాక నిధికి 6.68 లక్షల విరాళాలను సేకరించామని జిల్లా సైనిక సైనిక సంక్షేమ అధికారి పి.తిమ్మప్ప కలెక్టర్ కు వివరించగా, అందరి సహకారంతో ఈ సంవత్సరం వీలయినంత అధిక మొత్తంలో సాయుధ దళాల పతాక నిధి విరాళాలను సేకరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, నావికాదళం సాయుధ దళాల పతాక నిధికి విరివిగా విరాళాలు అందించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో అర్హులైన మాజీ సైనికులకు, అమరులైన సైనిక కుటుంబాలకు భూ పంపిణీ కోసం చర్యలు చేపట్టామని తెలిపారు. అంతకుముందు సాయుధ దళాల పతాక దినోత్సవ ర్యాలీని నగరంలోని ఆర్ట్స్ కళాశాల నుండి క్లాక్ టవర్ వరకు నిర్వహించి, విరాళాలను సేకరించారు. ఈ సందరరేగా జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి.తిమ్మప్ప మాట్లాడుతూ దేశ సరిహద్దుల రక్షణలో అహర్నిశలు ప్రాణాలు సైతం ఫణంగా పెట్టి దేశ సేవ చేస్తున్న సైనికులు, అమర జవాన్లు, మాజీ సైనికుల కుటుంబాలకు అండగా మేమున్నామని, పౌర సమాజం తమ వంతుగా సైనికులకు ఇచ్చే గౌరవ సూచనగా 1949 నుండి ప్రతి ఏటా డిసెంబర్ 7 న సాయుధ దళాల పతాక నిధి దినోత్సవాన్ని భారత రక్షణ శాఖ( కేంద్రీయ సైనిక్ బోర్డు) , రాష్ట్ర సైనిక సంక్షేమ శాఖలు నిర్వహిస్తున్నాయని, సైనికుల సూర్తి తో ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్ యువత సైన్యంలో చేరాలని, దేశ సేవ చేయాలని కోరారు. మన సైనికులు, అమర వీరులకు, మాజీ సైనికులకు మన రాష్ట్ర ప్రభుత్వం, సైనిక సంక్షేమ శాఖ అండగా ఉంటోందని, ఇటీవల ఆపరేషన్ సింధూర్ లో అమరుడైన శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం కల్లి తండా అగ్నివీర్ స్వర్గీయ మూడ్ మురళి నాయక్ తల్లి తండ్రులకు మన రాష్ట్ర ప్రభుత్వం తరపున 50 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని, 5 ఎకరాల భూమిని, 300 ల చదరపు గజాల ఇంటి స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి సవితమ్మ అందజేశారని ఉమ్మడి జిల్లా సైనిక సంక్షేమ అధికారి వివరించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ నిధులతో మురళి నాయక్ సమాధిని పాల రాతితో నిర్మించామని, సమాధి వరకు రూ 16 లక్షలతో సిమెంట్ రోడ్డును శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ వేయించారని, పుట్టపర్తిలో మురళి నాయక్ విగ్రహ ఏర్పాటుకు సైనిక సంక్షేమ శాఖ చర్యలు చేపట్టిందని వివరించారు. ర్యాలీలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా.పద్మశ్రీ, మాజీ సైనికుల సంఘం నాయకులు విశ్వేశ్వర రావు, వీర్ నారీలు పాల్గొని సాయుధ దళాల పతాక నిధికి విరాళాలను అందించారు. అలాగే హరే రామ హరే క ృష? భక్తుడు రవిశంకర్ పది వేల రూపాయల విరాళం చెక్కును అందజేశారు. పలువురు మాజీ సైనికులు, ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, సిబ్బంది గిరీష్, బాబా ఫక్రుద్దీన్, అమరనాథ్, అనిల్, రమాదేవి ర్యాలీలో పాల్గొన్నారు.

# ఈ నెల 8న కలెక్టరేట్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

అర్జీలను వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చు

అర్జీల పరిష్కార సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100 కు ఫోన్ చేసి సంప్రదించవచ్చు

జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్



పుట్టపర్తి, **కదిలించే వార్త డిసెంబర్ 07 :** ఈ నెల 8న సోమవారం ఉదయం శ్రీ సత్య సాయి పుట్టపర్తి జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ దరఖాస్తులను జిల్లా కలెక్టరేట్ కు వచ్చే అవసరం లేకుండా "" లో ఆన్లైన్ ద్వారా కూడా సమర్పించవచ్చునన్నారు. దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో ప్రస్తుత సమాచారం ఆన్లైన్లో తెలుస్తుందని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ను సంప్రదించి తెలుసుకోవచ్చన్నారు. అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత మండల, డివిజన్, మున్సిపాలిటీలలో అధికారులకు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. మండల, డివిజన్ స్థాయిలలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు. కలెక్టరేట్లో జరిగే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# జియోకు జైకొట్టి వోడాఫోన్‌కు షాకిచ్చారు.. అగ్రస్థానంలో జియో నెట్‌వర్క్!




మొత్తం బ్రాడ్‌బ్యాండ్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య సెప్టెంబర్ చివరి నాటికి 995.63 మిలియన్ల నుండి అక్టోబర్ చివరి నాటికి 999.81 మిలియన్లకు పెరిగింది. నెలవారీ వృద్ధి రేటు 0.42 శాతం. RJio 50.84 శాతం మార్కెట్ వాటాను కలిగి ఉండగా.. దేశీయ టెలికాం దిగ్గజం రిలయన్స్ జియో దూసుకుపోయింది. లక్షలాది మంది కొత్త కస్టమర్లను చేర్చుకుంది. అక్టోబర్ నెలలో జియోకు కొత్తగా 19.97 లక్షల మంది చేరినట్లు ట్రాయ్ వెల్లడించింది. దీంతో కంపెనీ మొబైల్ కస్టమర్లు 48.47 కోట్లకు చేరుకున్నారు. అలాగే ఎయిర్‌టెల్ వైర్‌లెస్ యూజర్లు 12.52 లక్షల మంది చేరడంతో మొత్తం సంఖ్య 39.36 కోట్లకు చేరుకున్నారు.

**బీఎస్ఎన్ఎల్‌కు ఎంత మంది?**

ట్రాయ్ వివరాల ప్రకారం.. అంతకు ముందు నెలలో 39.24 లక్షల మంది ఉన్నారు. ఇక ప్రభుత్వరంగ టెలికాం సంస్థ అయిన బీఎస్ఎన్ఎల్ వినియోగదారులు 9.25 కోట్లకు చేరారు. కానీ, వొడాఫోన్ ఐడియాకు మరోసారి భారీ షాక్ తగిలింది. గత నెలలోనూ కంపెనీ నెట్‌వర్క్ నుంచి 20.83 లక్షల మంది వెళ్లిపోయారు. దీంతో కంపెనీ మొబైల్ యూజర్లు 20 కోట్లకు పడిపోయినట్టు ట్రాయ్ తన నెలవారి సమీక్షలో వెల్లడించింది. మొత్తంమీద దేశీయంగా 123 కోట్ల మంది టెలిఫోన్ సబ్‌స్క్రైబర్లు ఉన్నట్టు ట్రాయ్ తెలిపింది.

**బ్రాడ్‌బ్యాండ్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య:**

మొత్తం బ్రాడ్‌బ్యాండ్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య సెప్టెంబర్ చివరి నాటికి 995.63 మిలియన్ల నుండి అక్టోబర్ చివరి నాటికి 999.81 మిలియన్లకు పెరిగింది. నెలవారీ వృద్ధి రేటు 0.42 శాతం. 50.84 శాతం మార్కెట్ వాటాను కలిగి ఉండగా, భారతీ ఎయిర్‌టెల్ 31.26 శాతం, 12.72 శాతం మార్కెట్ వాటాను కలిగి ఉన్నాయి. 2025 సెప్టెంబర్ చివరి నాటికి 46.61 మిలియన్లుగా ఉన్న వైర్‌లైన్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య 2025 అక్టోబర్ చివరి నాటికి 46.75 మిలియన్లకు పెరిగింది. వైర్‌లైన్ సబ్‌స్క్రైబర్ బేస్‌లో నికర పెరుగుదల 0.14 మిలియన్లు, నెలవారీ వృద్ధి రేటు 0.30 శాతం. అక్టోబర్ 2025లో వైర్‌లైన్ మార్కెట్‌లో రిలయన్స్ జియో 30.75 శాతం, భారతీ ఎయిర్‌టెల్ 22.86 శాతం, వొడాఫోన్ ఐడియా 1.74 శాతం వాటాను కలిగి ఉన్నాయి. మూడు PSU యాక్సెస్ సర్వీస్ ప్రొవైడర్లు అయిన %దీూచీూ, మీచీూ, ాూఖీూ% వైర్‌లైన్ మార్కెట్ వాటాలో 20.22% శాతం వాటాను కలిగి ఉన్నాయి. 2025 సెప్టెంబర్ 1,182.32 నాటికి వైర్‌లెస్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య 1182.32 మిలియన్ల నుండి 2025 అక్టోబర్ చివరి నాటికి 1184.62 మిలియన్లకు పెరిగింది. తద్వారా నెలవారీ వృద్ధి రేటు 0.19 శాతంగా నమోదైంది. 2025 అక్టోబర్‌లో వైర్‌లైన్ మార్కెట్‌లో రిలయన్స్ జియో 41.36 శాతం, భారతీ ఎయిర్‌టెల్ 33.59 శాతం, వొడాఫోన్ ఐడియా 17.13 శాతం వాటాను కలిగి ఉన్నాయి. రెండు యాక్సెస్ సర్వీస్ ప్రొవైడర్లు అయిన %దీూచీూ, మీచీూ% మార్కెట్ వాటా కేవలం 7.92 శాతం మాత్రమే.

# డిసెంబర్‌లో స్టాక్ మార్కెట్ ఎన్ని రోజులు మూసి ఉంటుంది?











డిసెంబర్ 2025లో % స్టాక్ మార్కెట్లు ఎన్ని రోజులు మూసి ఉంటాయో తెలుసుకోవడం ముఖ్యం. స్టాక్ మార్కెట్ మూసి ఉండే రోజుల సమాచారాన్ని తెలుసుకున్న తర్వాత పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను ప్లాన్ చేసుకోవడం బెటర్. అలాగే స్టాక్..

2025 సంవత్సరం చివరి నెల 'డిసెంబర్' సోమవారం నుండి ప్రారంభమవుతుంది. %చీూజు% అధికారిక సెలవు క్యాలెండర్ ప్రకారం.. డిసెంబర్‌లో వారాంతపు సెలవులు కాకుండా, మొత్తం నెలలో ఒకే ఒక ట్రేడింగ్ సెలవు ఉంటుంది.

**1 / 5**

అంటే భారత స్టాక్ మార్కెట్ వచ్చే నెలలో మొత్తం 9 రోజులు మూసి ఉండనుంది. డిసెంబర్‌లో ఏకైక సెలవుదినం డిసెంబర్ 25 (క్రిస్మస్). ఆ రోజు మార్కెట్ మూసి ఉంటుంది.

**2 / 5**

అదనంగా, స్టాక్ మార్కెట్ నెలలోని నాలుగు శనివారాలు అంటే 'డిసెంబర్ 6, డిసెంబర్ 13, డిసెంబర్ 20, డిసెంబర్ 27, నాలుగు ఆదివారాలు అంటే 'డిసెంబర్ 7, డిసెంబర్ 14, డిసెంబర్ 21, డిసెంబర్ 28' తేదీల్లో మూసి ఉంటుంది.

**3 / 5**

దీని వలన సంవత్సరం ముగిసే ముందు డిసెంబర్‌లో పెట్టుబడిదారులకు మొత్తం 22 ట్రేడింగ్ సెషన్‌లు లభిస్తాయి. 2025 సంవత్సరంలో మొత్తం 14 సెలవులను పాటించాయి.

**4 / 5**

నవంబర్ 28 శుక్రవారం నాడు భారత స్టాక్ మార్కెట్ దాదాపు ఫ్లాట్‌గా ముగిసింది. ఎందుకంటే పెట్టుబడిదారులు అధిక స్థాయిలలో లాభాలను బుక్ చేసుకున్నారు. డేటా కంటే ముందు జాగ్రత్తగా తమ వైఖరిని కొనసాగించారు.

# వారం రోజుల్లో రూ.24 వేలు పెరిగిన వెండి ధర..

# బంగారం ఎంతో పెరిగిందో తెలుసా?




భారతదేశంలో బంగారం ధరలు పెరగడానికి రెండు కారణాలు ఉన్నాయి. వాటిలో ఒకటి %ఖూ% ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేటును తగ్గించే అవకాశం పెరగడం. దీనితో పాటు, భారతదేశంలో పెళ్లిళ్ల సీజన్ ప్రారంభం కావడంతో బంగారం, వెండికి డిమాండ్.. 2025లో బంగారం, వెండి ధరలు వేగంగా పెరిగాయి. కొన్ని రోజుల క్రితం బంగారం, వెండి ధరలు తగ్గాయి. అయితే, నవంబర్ చివరి వారంలో బంగారం, వెండి ధరలు మళ్లీ పెరిగాయి. వెండి ధరలు మరోసారి రికార్డు గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. దేశీయ మార్కెట్లో బంగారం ధరను పరిగణనలోకి తీసుకుంటే భారీగానే పెరిగింది. పెళ్లిళ్ల సీజన్ కారణంగా వల్ల బంగారం డిమాండ్ పెరిగింది. ఇండియన్ బులియన్ జ్యువెలర్స్ అసోసియేషన్ వెబ్‌సైట్ ప్రకారం.. నవంబర్ 21న 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,23,146. నవంబర్ 28న ఇది రూ.1,26,591కి చేరుకుంది. అంటే దేశీయ మార్కెట్లో బంగారం ధర రూ.3445 పెరిగింది. న రేట్లు, ఆభరణాల వ్యాపారుల నుండి బంగారం రేట్ల మధ్య వ్యత్యాసం ఉండవచ్చు. దేశంలోని ప్రతిచోటా రేట్లు ఒకే విధంగా ఉంటాయి. అయితే వాటిలో జీఎస్టీ, తయారీ ఛార్జీలు ఉండవు. ఆభరణాల కొనుగోలుపై 3 శాతం ఉంటుంది. అంతేకాకుండా తయారీ ఛార్జీలు కూడా చెల్లించాలి. బంగారం ధర పెరుగుతుంటే వెండి రేటు కూడా అదే దారిలో వెళ్తోంది. నవంబర్ 21న ఒక కిలో వెండి రేటు రూ.1,61,000 ఉండగా, నవంబర్ 28న రూ.176,000కి చేరుకుంది. అదే నవంబర్ 30 నాటికి కిలో వెండి ధర రూ.1,85,000 వద్ద కొనసాగుతోంది. అంటే వారం రోజుల్లో దాదాపు రూ.24 వేల వరకు పెరిగింది. ఇంతలో భారతదేశంలో బంగారం ధరలు పెరగడానికి రెండు కారణాలు ఉన్నాయి. వాటిలో ఒకటి %ఖూ% ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేటును తగ్గించే అవకాశం పెరగడం. దీనితో పాటు, భారతదేశంలో పెళ్లిళ్ల సీజన్ ప్రారంభం కావడంతో బంగారం, వెండికి డిమాండ్ పెరిగింది. ఫలితంగా బంగారం, వెండి ధరలు పెరిగాయి. ప్రపంచ మార్కెట్లో అనిశ్చితి పెరిగినప్పటికీ, పెట్టుబడిదారులు సురక్షితమైన ఎంపికగా బంగారంలో పెట్టుబడి పెట్టడానికి ఇష్టపడతారు.

# డిసెంబర్ 1న బ్యాంకులకు సెలవు ఉంటుందా? ఏయే రాష్ట్రాల్లో..



బ్యాంకు సెలవు దినం ఉన్నప్పటికీ, ఆన్‌లైన్ సేవలు పనిచేస్తూనే ఉంటాయి. మీరు ఎప్పటిలాగే ఆన్‌లైన్ చెల్లింపులు, ఇంటర్నెట్ బ్యాంకింగ్, ఇతర ఆన్‌లైన్ బ్యాంకింగ్ ఫీచర్‌లను ఉపయోగించుకోవచ్చు. బ్యాంక్ బ్రాంచ్‌ను సందర్శించాల్సిన అవసరం లేకుండా మీ పనిని పూర్తి చేయడానికి.. ఈరోజు నవంబర్ చివరి రోజు. రేపు డిసెంబర్ ప్రారంభం. సంవత్సరంలో ఈ చివరి నెలలో బ్యాంకులు సెలవులతో నిండి ఉంటాయి. మీరు ఏదైనా బ్యాంకింగ్ సంబంధిత పని కోసం డిసెంబర్‌లో బ్యాంకు శాఖను సందర్శించాలని ప్లాన్ చేస్తుంటే, మీరు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందించిన సెలవుల జాబితాను తనిఖీ చేయాలి. మీరు సోమవారం డిసెంబర్ 1న బ్యాంకుకు వెళ్లాలని ప్లాన్ చేస్తుంటే, బ్యాంకులు మూసి ఉంటాయా? తెలుసుకోండి. మరి ఎక్కడెక్కడ బ్యాంకు బంద్ ఉంటాయో తెలుసుకోవడం చాలా ముఖ్యం. డిసెంబర్ 1 సోమవారం అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్‌లలో బ్యాంకులు మూసి ఉంటాయి. ఎందుకంటే అక్కడ రాష్ట్ర స్థాపన దినోత్సవం, స్వదేశీ విశ్వాస దినోత్సవం కారణంగా బ్యాంకులకు సెలవులు ఉంటుంది. ఈ ప్రాంత వాసులు బ్యాంకును సందర్శించాలని ప్లాన్ చేస్తుంటే మీ ప్రణాళికలను మార్చుకోవాలి లేదా అసౌకర్యాన్ని ఎదుర్కోవాలి. ఈ రెండు రాష్ట్రాలు మినహా, దేశంలోని మిగిలిన ప్రాంతాలలో బ్యాంకులు యథావిధిగా తెరిచి ఉంటాయి. ఆర్‌బిఐ విడుదల చేసిన క్యాలెండర్ ప్రకారం, డిసెంబర్‌లో వివిధ కారణాల వల్ల బ్యాంకులు దాదాపు 18 రోజుల పాటు బ్యాంకులు మూసి ఉండనున్నాయి. బ్యాంకులకు సెలవులు ఉన్న రోజుల్లో ఆన్‌లైన్ బ్యాంకింగ్ సర్వీసులు అందుబాటులో ఉంటాయి. మీకు ఎల్‌పీజీ కనెక్షన్ ఉందా? ఎవ్వరు చెప్పని సీక్రెట్ తెలుసుకోండి బ్యాంకు సెలవు దినం ఉన్నప్పటికీ, ఆన్‌లైన్ సేవలు పనిచేస్తూనే ఉంటాయి. మీరు ఎప్పటిలాగే ఆన్‌లైన్ చెల్లింపులు, ఇంటర్నెట్ బ్యాంకింగ్, ఇతర ఆన్‌లైన్ బ్యాంకింగ్ ఫీచర్‌లను ఉపయోగించుకోవచ్చు. బ్యాంక్ బ్రాంచ్‌ను సందర్శించాల్సిన అవసరం లేకుండా మీ పనిని పూర్తి చేయడానికి మీరు ఆన్‌లైన్ బ్యాంకింగ్‌ను సద్వినియోగం చేసుకోవచ్చు.

# మూడేళ్లలో రూ.21.43 లక్షల రాబడి అందించే అద్భుతమైన పెట్టుబడి స్కీమ్! నెలకు ఎంత



పోస్ట్ ఆఫీస్ రికరింగ్ డిపాజిట్ పథకం భారత ప్రభుత్వం మద్దతుతో నమ్మకమైన పెట్టుబడి. ఇది రిస్క్-ఫ్రీగా, 6.7 శాతం వడ్డీ రేటుతో స్థిరమైన రాబడిని అందిస్తుంది. ప్రతి నెలా చిన్న మొత్తాన్ని జమ చేయడం ద్వారా పెద్ద మొత్తంలో పొదుపు చేయవచ్చు. పోస్ట్ ఆఫీస్ రికరింగ్ డిపాజిట్ పథకం స్థిరమైన, నమ్మదగిన, రిస్క్-ఫ్రీ రాబడిని కోరుకునే పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉంటుంది. భారత ప్రభుత్వం మద్దతు ఇచ్చే ఈ పథకంలో ప్రతి నెలా ఒక చిన్న మొత్తాన్ని డిపాజిట్ చేస్తూ పెద్ద మొత్తంలో రాబడి పొందవచ్చు. మార్కెట్‌తో సంబంధం ఉన్న రిస్క్‌లను పరిగణనలోకి తీసుకోకుండా దీర్ఘకాలిక ఆర్థిక లక్ష్యాలను ప్లాన్ చేసుకోవడానికి ఇది అనుకూలంగా ఉంటుంది. ఈ పథకంలో మీరు నెలకు కేవలం రూ.100 పెట్టుబడి పెట్టడం ద్వారా ఈ %=ణ% ఖాతాను తెరవవచ్చు. దీనికి వడ్డీ రేటు ప్రస్తుతం సంవత్సరానికి 6.7 శాతంగా ఉంది. వడ్డీ మొత్తాన్ని ప్రతి మూడు నెలలకు ఒకసారి చక్రవడ్డీ ప్రాతిపదికన లెక్కిస్తారు. అందువలన ఈ ఖాతాలో ఐదు సంవత్సరాల పాటు పెట్టుబడి పెట్టడం ద్వారా, మీరు గణనీయమైన మొత్తాన్ని ఆదా చేయవచ్చు. మీరు ప్రతి నెలా రూ.30,000 పెట్టుబడి పెడితే, 5 సంవత్సరాలలో మెచ్యూరిటీ మొత్తంగా దాదాపు రూ.21.43 లక్షలు పొందవచ్చు. మీరు చేసిన మొత్తం రూ.3.43 లక్షలు మీకు వడ్డీపై భారీ రాబడిని ఇస్తుంది. చిన్న, మధ్యస్థ ఆదాయ సంపాదకులలో పోస్టాఫీస్ ఎందుకు ప్రాచుర్యం పొందుతోంది? నేటి అస్థిర మార్కెట్ వాతావరణంలో, ఈక్విటీ పెట్టుబడులు ప్రమాదకరంగా కనిపిస్తున్నాయి. దీని కారణంగా ముందుగా నిర్ణయించిన రాబడిని అందించే ఈ పథకం మరింత ప్రజాదరణ పొందుతోంది. అలాగే ఈ పథకం ప్రభుత్వ మద్దతుతో ఉండటం, బ్యాంక్ డిపాజిట్లకు మంచి ప్రత్యామ్నాయం కాబట్టి, చాలా మంది పెట్టుబడిదారులు ఈ పథకాన్ని ఎంచుకుంటున్నారు. ఆర్డీ ఖాతాలకు ప్రతి నెలా తప్పనిసరిగా డబ్బు డిపాజిట్ చేయాలి. ఇది పెట్టుబడిదారులు మంచి ఆర్థిక అలవాట్లను అలవర్చుకోవడానికి సహాయపడటమే కాకుండా స్థిరమైన సంపదను నిర్మించుకునే అవకాశాన్ని కూడా అందిస్తుంది. విద్య, వివాహం, ఇల్లు కొనడం లేదా అత్యవసర నిధులు వంటి మధ్యస్థ-కాలిక లక్ష్యాలు కలిగిన కుటుంబాలకు ఈ విధానం అనుకూలంగా ఉంటుంది.

# రోజు రూ.45 పొదుపుతో 35 ఏళ్లకు రూ.25 లక్షలు.. ఎల్ఐసీలో ఈ అద్భుత పాలసీ గురించి




డబ్బులు పొదుపు చేసుకోవాలనుకునేవారికి ఎల్ఐసీలో అనేక పాలసీలు అందుబాటులో ఉన్నాయి. డబ్బులు పొదుపు చేసుకోవడమే కాకుండా ప్రమాద బీమా వంటివి ఇందులో లభిస్తాయి. ఎల్ఐసీలో పాపులర్ అయిన పాలసీల్లో జీవన్ ఆనంద్ ఒకటి. అసలు ఈ పాలసీ వివరాలు ఏంటో చూద్దాం. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఎల్ఐసీ గురించి తెలియనివారు ఎవరూ ఉండరు. ఎల్ఐసీలో పాలసీ తీసుకోవాల్సిందిగా మీ ఇంటికి వచ్చి ఏజెంట్లు కోరిన సందర్భాలు మీరు చూసే ఉంటారు. ఇతర ప్రైవేట్ బీమా సంస్థలు ఉన్నప్పటికీ.. భారత్‌లో నమ్మకమైన బీమా సంస్థగా ఎల్ఐసీకి మంచి పేరుంది. దేశవ్యాప్తంగా కోట్ల మంది ఎల్ఐసీలో పాలసీలు కలిగి ఉన్నారు. భవిష్యత్తు అవసరాల కోసం చాలామంది ఎల్ఐసీలో ఉండే వివిధ స్కీమ్‌లలో పెట్టుబడి పెడుతూ ఉంటారు. ఇక కొంతమంది తమ పిల్లల పేరుపై పాలసీలు ఓపెన్ చేసి డబ్బులు పొదుపు చేస్తూ ఉంటారు. కస్టమర్ల కోసం ఎల్ఐసీ అనేక పాలసీలు ప్రవేశపెడుతోంది. పిల్లలు, వృద్ధుల కోసం ప్రత్యేక పాలసీలు కూడా అందుబాటులో ఉన్నాయి. అన్నింటి కంటే బాగా పాపులర్ అయిన జీవన్ ఆనంద్ పాలసీ గురించి తెలుసుకుందాం.

**జీవన్ ఆనంద్ పాలసీ ఎందుకు ప్రత్యేకం**

జీవన్ ఆనంద్ పాలసీలో తక్కువ ప్రీమియంతో ఎక్కువ రాబడి వస్తుంది. బీమా కవరేజీతో పాటు పొదుపు ప్రయోజనాలు, మెచ్యూరిటీ రాబడి ఎక్కువగా ఉంటుంది. పిల్లల నుంచి సీనియర్ సిటిజన్లు వరకు ఈ పాలసీ తీసుకోవచ్చు.

**బోనస్‌జి**

ఈ పాలసీలో మీరు 15 సంవత్సరాలు పెట్టుబడి పెడితే బోనస్ ప్రయోజనం ఉంటుంది. పాలసీలోని మొత్తం సొమ్ముతో సంబంధం లేకుండా బోనస్ ప్రత్యేకంగా ఉంటుంది. దీని వల్ల మీరు ఎక్కువ బెనిఫిట్ పొందుతారు.

**రోజుకు రూ.45తో రూ. 25 లక్షల రాబడి**

ఉదాహరణకు మీరు ఈ పాలసీలో రోజుకు రూ.45 పెట్టుబడి పెట్టారనుకుందాం. అంటే నెలకు రూ.1358 పెట్టుబడి పెడుతున్నట్లు లెక్క. మీరు అలా 35 సంవత్సరాల పాటు పెట్టుబడి పెడితే అది రూ.5,70,500 అవుతుంది. పాలసీ కాల వ్యవధి ముగిశాక మీకు రూ.5 లక్షలతో పాటు రూ.8.60 లక్షల రివిజనరీ బోనస్, రూ.11.50 లక్షల తుది బోనస్ వస్తుంది.అంటే వీటిని కలుపుకుంటే మీకు మొత్తం రూ.25 లక్షల వరకు వస్తాయి. 15 ఏళ్ల కంటే ఎక్కువ వ్యవధి గల పాలసీదారులు మాత్రమే ఈ బోనస్‌లను అందుకుంటారు.

**అదనపు ప్రయోజనాలు**

ఇక జీవన్ ఆనంద్ పాలసీలో అదనపు ప్రయోజనాలు చాలానే ఉన్నాయి. ప్రమాదవశాత్తూ పాలసీదారుడు కాల వ్యవధి కంటే ముందే మరణిస్తే నామినీకి 125 శాతం డెత్ బెనిఫిట్స్ కింద వస్తుంది. ఇక క్రిటికల్ బెనిఫిట్, అంగవైకల్యం, కొత్త టర్మ్ ఇన్స్యూరెన్స్ రైడ్ వంటి బెనిఫిట్స్ ఇందులో ఉన్నాయి.

# బయటకొచ్చిన షాకింగ్ రిపోర్ట్.. గోల్డ్ నిల్వల్లో భారత్ ఏ స్థానంలో ఉందో తెలుసా..? ఆ దేశాలు గట్టి పోటీ..



బంగారం నిల్వలను పెంచుకునే పనిలో దేశాలన్నీ పడ్డాయి. దేశవ్యాప్తంగా ఆర్థిక పరిస్థితులు దిగజారుతున్న క్రమంలో గోల్డ్ నిల్వలను పెంచుకోవడంపై దేశాలన్నీ దృష్టి పెట్టాయి. దీని వల్ల ద్రవ్యోల్బణం, కరెన్సీని రక్షించుకోవచ్చని భావిస్తున్నాయి. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఎక్కువ గోల్డ్ నిల్వలు కలిగి ఉన్న దేశాల్లో ఇండియా స్థానం ఎక్కడంటే..? ప్రపంచవ్యాప్తంగా బంగారం రేట్లు అంతకంతకూ పెరిగిపోతున్నాయి. ఎవరూ ఊహించని విధంగా ఆకాన్నంటుతున్నాయి. అంతర్జాతీయంగా నెలకొన్న ఆర్థిక పరిణామాలు, ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలతో గోల్డ్ రేటుకు బ్రేకులు పడటం లేదు. దాదాపు తులం బంగారం లక్షన్నరకు చేరుకోగా.. రానున్న కొద్ది నెలల్లో రూ.2 లక్షలకు కూడా ఎగబాకే అవకాశముందని బిజినెస్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితుల వల్ల గోల్డ్‌పై పెట్టుబడి పెట్టేందుకు పెట్టుబడిదారులు ఆసక్తి చూపిస్తున్నారు. గోల్డ్ రేట్ భారీగా పెరగడానికి ఇదొక కారణంగా తెలుస్తోంది. అన్ని దేశాలు కూడా ద్రవ్యోల్బణం, కరెన్సీని రక్షించుకోవడానికి తమ వద్ద గోల్డ్ నిల్వలను పెంచుకుంటున్నాయి. ప్రపంచ గోల్డ్ కౌన్సిల్ తాజాగా విడుదల చేసిన నివేదిక దీనిక బలం చేకూర్చుతోంది.

**తొలి స్థానం అమెరికాదే..**

ప్రపంచవ్యాప్తంగా గోల్డ్ నిల్వల్లో అమెరికా తొలి స్థానంలో ఉంది. 2000వ సంవత్సరం నుంచి ఆ దేశంలో గోల్డ్ నిల్వలు స్థిరంగా ఉన్నాయి. ప్రస్తుతం సగటును 8,134 టన్నులు ఉన్నట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

**ఆ దేశాలు కూడా టాప్‌నే..**

ఇక గోల్డ్ నిల్వల్లో జర్మనీ, ఇటలీ, ఫ్రాన్స్ తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నాయి. అమెరికా తర్వాత జర్మనీ దగ్గర ఎక్కువ బంగారు నిల్వలు ఉన్నాయి. దాదాపు ఆ దేశం దగ్గర 3,350.25 టన్నుల నిల్వలు ఉన్నాయి. గత త్రైమాసికం కంటే ఈ సారి నిల్వలు కొంచెం తగ్గాయి. ఇక ఇటలీ దగ్గర కొన్ని దశాబ్దాలుగా నిల్వలు స్థిరంగా కొనసాగుతున్నాయి. ప్రస్తుతం 2,451.84 టన్నులుగా ఉంది. 2000, 2003, 2025 నుంచి ఇదే సంఖ్య నమోదవుతూ వస్తోంది.ఇక తర్వాతి స్థానంలో ఫ్రాన్స్ ఉంది. ఫ్రాన్స్ దగ్గర ప్రస్తుతం 2,437 టన్నుల నిల్వ ఉంది. ఇక రష్యా దగ్గర (2,329.63 టన్నులు), చైనా దగ్గర (2,279.6 టన్నులు), స్విట్జర్లాండ్ దగ్గర (1,040 టన్నులు) నిల్వల ఉన్నాయి.

**భారత్ స్థానం ఎక్కడంటే?**

ఇక ఇండియా దగ్గర ప్రస్తుతం 800 టన్నుల గోల్డ్ నిల్వ ఉంది. గత త్రైమాసికం కంటే నిల్వలు కాసత్ పెరిగాయి. 2000-2025 వరకు నిల్వలు సగటున 531 టన్నులుగా ఉన్నాయి. 2001లో అత్యల్ప స్థాయిలో నమోదైంది.

# చికెన్ తింటున్నారా.. అయితే ఈ జాగ్రత్తలు పాటించండి !



ఆరోగ్యమే మహాభాగ్యం అంటారు మన పెద్దలు. కానీ ఆరోగ్యం పట్ల ఎవరు పెద్దగా పట్టించుకోవడం లేదు. ఈ మధ్యకాలంలో బయట ఫుడ్ విపరీతంగా తిని అనారోగ్యం పాలవుతున్నారు. ఇక మరికొంతమంది ముక్క లేనిదే ముద్ద దిగదు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. అయితే ఇలాంటి నేపథ్యంలో తరచూ చికెన్ తినేవారు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు వైద్యులు. మటన్ ధరలు విపరీతంగా ఉన్న నేపథ్యంలో ఎక్కువ శాతం జనాలు చికెన్ కొనుగోలు చేస్తారన్న సంగతి తెలిసిందే. అయితే ఈ చికెన్ వండుకునేటప్పుడు కొన్ని టిప్స్ పాటిస్తే, ఎలాంటి రోగాలు రావని చెబుతున్నారు వైద్యులు. చికెన్ షాప్ నుంచి తీసుకువచ్చిన మాంసాన్ని వండేటప్పుడు, కచ్చితంగా ఒకసారి ఉప్పుతో కడగాలని సూచిస్తున్నారు. దానివల్ల చికెన్ పైన ఉన్న క్రిములు, ముఖ్యంగా బ్యాక్టీరియా చనిపోతుందట. అప్పుడు చికెన్ ఫ్రెష్ గా ఉంటుందని చెబుతున్నారు. అలా తినడం వల్ల స్కిన్ ఎలర్జీ, జుట్టు రాలడం, చుండ్రు సమస్యకు చెక్ పెట్టవచ్చట. అలాగే స్కిన్ తో కాకుండా స్కిన్ లెస్ చికెన్ మాత్రమే తినాలని చెబుతున్నారు వైద్యులు. ఇక చికెన్ కనీసం 74 డిగ్రీల వరకు పూర్తిగా ఉడికేలా చూసుకోవాలని సూచిస్తున్నారు. ఎక్కువ వేడికి బ్యాక్టీరియా చనిపోతుందని స్పష్టం చేస్తున్నారు. అయితే చికెన్ కడగకపోతే, ఎక్కువసేపు ఉడికిస్తే సరిపోతుందని కూడా వైద్యులు సూచనలు చేస్తున్నారు. మటన్ కంటే చికెన్ తొందరగా జీర్ణం అవుతుంది. కాబట్టి చికెన్ ఎలాంటి వయసు ఉన్న వారైనా చికెన్ తినవచ్చని స్పష్టం చేస్తున్నారు.

# పొరపాటున కూడా వీటిని ఫ్రిజ్‌లో పెట్టకండి.. నిపుణుల హెచ్చరిక!



ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరి ఇంట్లో రిఫ్రిజిరేటర్ ఉంటుంది. ఈ తరుణంలో చాలా మంది ఫ్రిజ్‌లో ఎక్కువ కాలం నిల్వ ఉంచడానికి కూరగాయలు, ఆకుకూరలు, పాలు, వండిన కర్రీలు, ఫ్రూట్స్ ఇలా వివిధ రకాల ఆహార పదార్థాలు ఫ్రిజ్‌లో పెడుతుంటారు. కానీ, కొన్నిరకాల ఆహార పదార్థాలను ఫ్రిజ్‌లో పెట్టడం వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అంతేకాదు కొన్ని రకాల ఆహార పదార్థాలు ఫ్రీజ్ లో పెట్టడం వల్ల క్యాన్సర్ కారకాలు గా మారుతాయి. మరి కొన్ని విషతుల్యమవుతాయి. ఈ నేపథ్యంలో పొరపాటున కూడా ఫ్రిజ్‌లో పెట్టకూడని ఆహారాలు.. డ్రై ఫ్రూట్స్, సుగంధ ద్రవ్యాలు, కాఫీ పొడర్, నూనెలు, కుంకుమ పువ్వు, బ్రెడ్, క్యారెట్, అల్లం, ముల్లంగి, బంగాళాదుంపలు. ఒకవేళ తప్పకుండా ఫ్రిజ్‌లోనే పెట్టాలి అనుకుంటే గాజు జార్‌లో ఉంచడం మంచిదని ఆరోగ్య నిపుణులు సూచించారు. నోట్: పై సమాచారం ఇంటర్నెట్ నుండి సేకరించబడింది. కేవలం మీ అవగాహన కోసమే అందిస్తున్నాం. ఏమైనా సందేహాలు ఉంటే నిపుణులను సంప్రదించగలరు. 'దిశ' దీనిని ధృవీకరించలేదు.

# డయాబెటిస్ ఉన్నవారికి ఈ మొక్క దివ్య ఔషధం.!




డయాబెటిస్ వారికి జిమ్నెమా సిల్వెస్ట్రే అనే మొక్క దివ్య ఔషధంగా పనిచేస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అయితే, ఈ మొక్క ఎలా పనిచేస్తుంది? దీనిని ఎలా తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం..డయాబెటిస్ ఉన్నవారికి ఈ మొక్క దివ్య ఔషధం.! డయాబెటిస్ ఉన్నవారికి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడం సవాలుగా ఉంటుంది. డయాబెటిస్‌ను నియంత్రించడానికి వివిధ ప్రయత్నాలు చేస్తారు. జీవనశైలిలో మార్పులు చేసుకుంటారు. కొంత మంది ఆయుర్వేద చికిత్సలను కూడా ఉపయోగిస్తున్నారు. డయాబెటిస్ వారికి జిమ్నెమా సిల్వెస్ట్రే అనే మొక్క దివ్య ఔషధంగా పనిచేస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అయితే, ఈ మొక్క ఎలా పనిచేస్తుంది? దీనిని ఎలా తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం.. ఛానల్ ఫాలో అవ్వండి ఎలా పనిచేస్తుంది? జిమ్నెమా సిల్వెస్ట్రే అనే శాస్త్రీయ నామంతో పిలువబడే పొడపత్రి మొక్క అనేక రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. దీనిలోని శక్తివంతమైన సహజ రసాయనాలు రక్తంలో చక్కెర స్థాయిలను మెరుగుపరచడంలో సహాయపడటమే కాకుండా బరువు తగ్గించడం, కొలెస్ట్రాల్ తగ్గించడం వంటి అనేక ప్రయోజనాలను అందిస్తుంది. దీనిని ఆయుర్వేదంలో 'గుర్మార్' చక్కెరను నాశనం చేసేది అని కూడా అంటారు. గుడ్మార్ ఎలా తీసుకోవాలి: నిపుణుల అభిప్రాయం ప్రకారం.. భోజనం, రాత్రి భోజనం తిన్న అరగంట తర్వాత ఒక టీస్పూన్ గుడ్మార్ ఆకుల పొడిని నీటితో తీసుకోవడం వల్ల శరీరంలో కార్బోహైడ్రేట్ శోషణను నియంత్రించవచ్చు. లేదా గుడ్మార్ ఆకులను నీటిలో మరిగించి ఉదయం, సాయంత్రం టీ లేదా కషాయంగా తీసుకోవచ్చు. లేదంటే, గుడ్మార్ పొడిని ప్రతిరోజూ భోజనం లేదా రాత్రి భోజనం తర్వాత మింగవచ్చని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. ఇందులోని సమాచారం ఆయుర్వేద నిపుణుల ఆధారంగా మీకు అందించడం జరుగుతుంది. కేవలం మీ అవగాహన కోసమే.. ఆంధ్రజ్యోతి దీనిని ధృవీకరించలేదు )

# డయాబెటిస్ ఉన్నవారికి ఈ మొక్క దివ్య ఔషధం.!



డయాబెటిస్ వారికి జిమ్నెమా సిల్వెస్ట్రే అనే మొక్క దివ్య ఔషధంగా పనిచేస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అయితే, ఈ మొక్క ఎలా పనిచేస్తుంది? దీనిని ఎలా తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం.. డయాబెటిస్ ఉన్నవారికి ఈ మొక్క దివ్య ఔషధం.! డయాబెటిస్ ఉన్నవారికి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడం సవాలుగా ఉంటుంది.డయాబెటిస్‌ను నియంత్రించడానికి వివిధ ప్రయత్నాలు చేస్తారు. జీవనశైలిలో మార్పులు చేసుకుంటారు. కొంత మంది ఆయుర్వేద చికిత్సలను కూడా ఉపయోగిస్తున్నారు. డయాబెటిస్ వారికి జిమ్నెమా సిల్వెస్ట్రే అనే మొక్క దివ్య ఔషధంగా పనిచేస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అయితే, ఈ మొక్క ఎలా పనిచేస్తుంది? దీనిని ఎలా తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం.. ఎలా పనిచేస్తుంది? జిమ్నెమా సిల్వెస్ట్రే అనే శాస్త్రీయ నామంతో పిలువబడే పొడపత్రి మొక్క అనేక రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. దీనిలోని శక్తివంతమైన సహజ రసాయనాలు రక్తంలో చక్కెర స్థాయిలను మెరుగుపరచడంలో సహాయపడటమే కాకుండా బరువు తగ్గించడం,

# కలలో దెయ్యాలు తరుముతున్నాయా? నిజం తెలిస్తే షాక్ అవ్వాల్సిందే!!



అప్పుడప్పుడూ మనకు కలలు రావడం సహజం. చాలా వరకు ఇవి గాఢమైన నిద్రలో ఉన్నప్పుడు వస్తుంటాయి. కొన్నిసార్లు భయంకరమైన కలలు వస్తే, మరికొన్నిసార్లు మనసుకు హాయినిచ్చే కలలు వస్తుంటాయి. కాగ కొందరు ఆందోళనకరమైన కలలను అపశకునంగా భావిస్తుంటారు. మరికొందరు తెల్లవారు జామున వచ్చే కలలు నిజమవుతాయని నమ్ముతుంటారు. అయితే ఇవి కేవలం అపోహ లేదా మూఢనమ్మకంగా నిపుణులు పేర్కొంటున్నారు. కలలు నిజమవుతాయని నిరూపించగలిగే సైంటిఫిక్ ఆధారాలైతే ఇప్పటి వరకు లేవని చెబుతున్నారు. మనం ప్రశాంతంగా నిద్రిస్తున్న సమయంలో మెదడులోని రైట్ ఫ్రంటల్ లోబ్‌లో అనుభవాలు, జ్ఞాపకాల తాలూకు న్యూరో డీజనరేషన్ ప్రాసెస్ కొనసాగుతుంది. ఈ పరిస్థితివల్ల మనల్ని ఎక్కువగా ప్రభావితం చేసిన లేదా భావోద్వేగానికి గురిచేసిన సంఘటనలు, సమస్యలు, జ్ఞాపకాలు వంటివి రీ ప్రాసెస్ పొందుతుంటాయని, దీంతో అవి మెదడు భాగాన్ని ప్రేరేపిస్తూ కలల రూపంలో వ్యక్తం అవుతాయని శాస్త్రవేత్తలు అంటున్నారు. పీడకలలు లేదా భయానకమైన కలలు రావడానికి కూడా ఇదే కారణమని చెబుతున్నారు. అయితే వీటివల్ల ఎలాంటి ప్రమాదం ఉండదు. కాకపోతే ఏదైనా మానసిక సమస్య ఉన్నప్పుడు ఆరోగ్యపరమైన రిస్క్ ఉంటుంది. కాబట్టి ట్రీట్మెంట్ తీసుకోవడం బెటర్. బాబోయ్.. దెయ్యాలు! మానసిక ఒత్తిడి, డిప్రెషన్, స్కిజోఫ్రెనియా లేదా బైపోలార్ డిజార్డర్ వంటి రుగ్మతల బారిన పడినప్పుడు భయానక లేదా పీడకలలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఎవరో వెంటాడుతున్నట్లు, సూసైడ్ చేసుకున్నట్లు, దెయ్యాలు తరుముతున్నట్లు, ఆత్మీయులు చనిపోయినట్లు కూడా కలలు వస్తుంటాయి. ఇలాంటి భయానక లేదా బాధను కలిగించే వాటినే ప్రజలు పీడకలలుగా పేర్కొంటారు. ఇవి సాధారణంగా రాపిడ్ ఐ మూవ్‌మెంట్ అంటే నిద్ర దశలోనే సంభవిస్తాయి. మెదడు కార్యకలాపాలే కారణం గాఢ నిద్రలో ఉన్నప్పుడు మెదడులో సంభవించే పరిణామాలు అంటే.. రాపిడ్ ఐ మూవ్‌మెంట్ అనే పరిస్థితి కారణంగా నిద్రలో ఉన్నప్పటికీ మెలకువగా ఉన్నట్లే మెదడు కార్యకలాపాలు పెరుగుతాయి. భావోద్వేగాలు, జ్ఞాపకాలు, అనుభవాల ప్రాసెసింగ్ ఏకీకరణకు దారితీస్తాయి. ఈ పరిస్థితే పీడకలలు రూపంలో వ్యక్తం అవుతుంది. అలాగే అధికస్థాయి ఒత్తిడి, ఆందోళనలు కూడా పీడకలలు రావడానికి కారణం అవుతాయి. ఎందుకంటే మెదడు రాపిడ్ ఐ మూవ్‌మెంట్ నిద్రలో భావోద్వేగాలను ప్రాసెస్ చేసి విడుదల చేస్తుంది. అలాగే మెమరీ కన్సాలిడేషన్ ప్రాసెస్ కూడా బాధాకరమైన అనుభవాలను, భావోద్వేగాలను ప్లే చేయడానికి దారితీస్తుంది. ఇవన్నీ కలల రూపంలో వ్యక్తం అవుతాయి. సెరోటోనిన్, నోర్‌పైన్‌ఫ్రైన్ అండ్ ఎసిటైల్కోలిన్ వంటి న్యూరో ట్రాన్స్‌మిటర్లలో అసమతుల్యత ఏర్పడినప్పుడు కూడా ఈ కెమికల్స్ మానసిక స్థితి, భావోద్వేగాలు, నిద్రను నియంత్రిస్తాయి. కాబట్టి పీడకలలు వస్తాయి. లరీజినల్ రింగ్ రోడ్డుకు టెండర్లు.. త్వరలో నోటిఫికేషన్! స్లీప్ డిజార్డర్స్ స్లీప్ అప్నియా, ఇన్‌సోమ్నియా రెస్ట్‌లెస్ లెగ్ సింద్రోమ్ వంటి రుగ్మతలు పీడకలల ఫ్రీక్వెన్సీని పెంచుతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. అలాగే మత్తు పదార్థాలు ఎక్కువగా తీసుకోవడం, యాంటీ డిప్రెసెంట్స్ వంటి కొన్ని మందులు వాడటం పీడకలలను ప్రేరేపిస్తాయి. గర్భధారణ సమయంలో హార్మోన్ల అసమతుల్యత, రుతుక్రమం లేదా రుతువిరతి సందర్భాలు కూడా మహిళల్లో పీడకలలకు కారణం అవుతాయి. నిద్రలేమి, నిరాశ, మానసిక ఒత్తిడి, ఆందోళన వంటి పరిస్థితులు, కెఫిన్, నికోటిన్, టొబాకో వంటి పదార్థాలు అధికంగా తీసుకోవడం, అధిక మద్యపానం వంటివి కూడా పీడకలల ఫ్రీక్వెన్సీని పెంచే అవకాశం ఎక్కువ. పరిష్కారం ఏమిటి? పీడకలలు తరచుగా వస్తుంటే కొందరు మరింత ఆందోళనకు, భయానికి గురవుతుంటారు. ఈ పరిస్థితిని నివారించాలంటే ముందు కలలు నిజం అవుతాయనే అపోహలను, అపశకునం అనే మూఢ నమ్మకాలను తొలగించుకోవాలి. కలల వల్ల ఎలాంటి లాభం గానీ, నష్టం గానీ, ప్రమాదం గానీ ఉండదు. ఇది తెలుసుకుంటే పీడకలలు హానిచేస్తాయనే భయం నుంచి బయపటడతారు. అలాగే స్థిరమైన క్వాలిటీ స్లీప్ షెడ్యూల్స్ పాటించడం, నిద్రకు ముందు స్క్రీన్లకు దూరంగా ఉండటం, వ్యాయామాలు, యోగా, మెడిటేషన్, డీప్ బ్రీతింగ్ వంటి రిలాక్సేషన్ టెక్నిక్‌లను ప్రాక్టీస్ చేయడం వంటివి కూడా తరచుగా ఒత్తిడికి గురయ్యే వారిలో ప్రశాంతతను ప్రేరేపించడం ద్వారా పీడకలలను నివారిస్తాయి. ఇవి కాకుండా మీరు ప్రత్యేకించి అంతర్లీన సమస్యలు ఏమైనా ఎదుర్కొంటుంటే మానసిక ఆరోగ్య నిపుణులను సంప్రదించడం ఉత్తమం అంటున్నారు శాస్త్రవేత్తలు.

# డయాలసిస్ చేయించుకుంటున్నారా? – ఏవి తినాలో? ఏవి తినకూడదో తెలుసా!

## – డయాలసిస్ పేషెంట్స్? తీసుకోవాల్సిన ఆహారాలు వివరిస్తున్న నిపుణులు!



కిడ్నీ జబ్బుతో బాధపడుతున్నప్పుడు ఏం తినాలన్నా ఒకటికి రెండు సార్లు ఆలోచించాల్సిందే. ప్రొటీన్ ఆహారాన్ని ఎక్కువగా తినకూడదని, నీళ్ల ఎక్కువగా తాగకూడదని, పొటాషియం లభించే వాటిని తక్కువగా తీసుకోవాలని చెబుతుంటారు. అయితే డయాలసిస్? చేయించుకోనేటప్పుడు ఈ ఆంక్షలు మారిపోతుంటాయి. కిడ్నీ జబ్బు ఉన్నప్పటికీ డయాలసిస్?లో మాత్రం ప్రొటీన్?ను ఎక్కువగా తీసుకోవాలని నిపుణులు చెబుతుంటారు. ఈ క్రమంలో డయాలసిస్ చేయించుకుంటున్న వారు ఆహారం విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం! ప్రొటీన్ : డయాలసిస్ రోగులు ప్రొటీన్?ను సరైన మోతాదులో తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఇది శరీరానికి బలం ఇవ్వటమే కాకుండా, డయాలసిస్ సమయంలో కోల్పోయిన ప్రొటీన్?ను భర్తీ చేస్తుందని తెలియజేస్తున్నారు. అయితే, ప్రొటీన్ మోతాదు తప్పనిసరిగా డాక్టర్లు సూచించినంత మాత్రమే తీసుకోవాలంటున్నారు. హీమోడయాలసిస్ చేయించుకుంటున్న వ్యక్తులు సాధారణంగా ఎక్కువ ప్రొటీన్ తినవలసి ఉంటుందని అధ్యయనం పేర్కొంది. అకస్మాత్తుగా కళ్లు మసకబారుతున్నాయా? – బ్రెయిన్? స్ట్రోక్?కు అవకాశమంటున్న నిపుణులు! డయాలసిస్ పేషెంట్స్?లో ప్రొటీన్ ఎంత తీసుకోవాలనే విషయంలో అపోహ ఉంటుంది. సాధారణంగా కిడ్నీ సమస్య సివియర్ స్టేజ్?లో ఉన్నవారికి ప్రొటీన్? తక్కువగా తీసుకోవాలని చెబుతుంటాం. ఇలాంటి వారి కిడ్నీ 30 నుంచి 40 శాతం పనిచేస్తూ ఉంటుంది. కిడ్నీ డామేజ్ కాకుండా ఉండడం కోసం ప్రొటీన్ ఇంటేక్ అనేది రోజూ 0.8-1 గ్రామ్/కేజీ కంటే ఎక్కువగా తీసుకోవద్దని సూచిస్తాం. కానీ, డయాలసిస్ పేషెంట్స్?కి ప్రొటీన్ అవసరం ఎక్కువగా ఉంటుంది. నాన్ వెజ్ తీసుకోవడం. ప్రొటీన్ ఎక్కువగా ఉండే ఎగ్స్, పన్నీరు లాంటివి తీసుకోవాలి. డైలీ 1.2గ్రామ్/కేజీ తీసుకోవడం చాలా మంచిది – డా. జి. శ్రీధర్, నెఫ్రాలజిస్ట్ పొటాషియం, ఫాస్పరస్ : మూత్రపిండాల పనితీరు సరిగా లేకపోతే శరీరంలో పొటాషియం, ఫాస్పరస్ పేరుకుపోతాయని అధ్యయనం పేర్కొంది. రక్తంలో అధిక ఫాస్పరస్? ఉంటే ఎముకలు బలహీనంగా, పెళుసుగా మారిపోయి విరిగిపోయే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇక, పొటాషియం ఎక్కువైతే తీవ్రమైన గుండె సమస్యలను కలిగిస్తుందని చెబుతున్నారు. అందుకే పొటాషియం అధికంగా ఉండే అరటిపండ్లు, నారింజ, బంగాళాదుంపలు వంటివి పరిమితంగా తీసుకోవాలని సూచిస్తున్నారు. ఫాస్పరస్ అధికంగా ఉండే ఆహారాలు కూడా డయాలసిస్ రోగులకు ప్రమాదకరమే అంటున్నారు. అందుకే, వీటిని ఎంత పరిమితంగా తీసుకుంటే అంత మంచిదని చెబుతున్నారు. కిడ్నీ ఫంక్షన్ 10 శాతం కన్నా తక్కువగా ఉంటే చాలామందికి యూరిన్ రాదు. ఇలాంటివారు డయాలసిస్ చేయించుకుంటే, వారు 3 గ్రాముల కన్నా తక్కువగా ఉప్పు తీసుకోవాలి. అలాగే, అన్ని ద్రవ పదార్థాలూ కలిపి కూడా ఒక రోజులో 1 లీటర్ కంటే ఎక్కువగా నీరు తీసుకోకూడదు –డా. జి. శ్రీధర్, నెఫ్రాలజిస్ట్ ఉప్పు, నీరు : డయాలసిస్ రోగులు ఉప్పు తక్కువగా వాడటం కూడా అత్యంత అవసరమంటున్నారు నిపుణులు. ఉప్పు అధికంగా తీసుకుంటే శరీరంలో నీరు నిలిచిపోతుందని చెబుతున్నారు. ఫలితంగా, రక్తపోటు పెరుగుతుందని పేర్కొంటున్నారు. అందుకే, ఆహారాల్లో ఉప్పు తక్కువగా ఉండేలా చూసుకోవాలని సూచిస్తున్నారు. ముఖ్యంగా, నిల్వ పచ్చళ్లు, వేపుళ్లు, అప్పడాలు, ప్యాక్డ్ ఫుడ్స్?కు దూరంగా ఉండాలని తెలియజేస్తున్నారు. రోజూ తాగాల్సిన నీటి పరిమాణాన్ని కూడా వైద్యులు సూచించినట్లే తాగాలని పేర్కొంటున్నారు. నీరు ఎక్కువ తాగితే శరీరంలో ఫ్లూయిడ్స్ పెరిగిపోయి శ్వాస సమస్యలు రావచ్చని హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో డయాలసిస్ పేషెంట్స్ తాజా కూరగాయలతో వండిన ఆహారాలు, అన్నం లాంటివి తింటే ఎంతో ఆరోగ్యకరమని సూచిస్తున్నారు. డయాలసిస్ చేయించుకుంటున్న వారు కచ్చితంగా డాక్టర్ లేదా డైటీషియన్ సలహా లేకుండా ఏ ఆహారాన్ని తినకూడదని పేర్కొంటున్నారు. చిన్న చిన్న తప్పిదాలు కూడా వారిలో పెద్ద సమస్యలకు దారి తీస్తాయని తెలియజేస్తున్నారు. : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య, మానసిక నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# కుర్చీలోనే యోగా! - పది నిమిషాలు చాలంటున్న నిపుణులు!

## – కుర్చీ యోగాతో అనేక ప్రయోజనాలు – తక్షణ ఉత్తేజంతోపాటు దీర్ఘకాలిక సమస్యలకూ చెక్!



గంటల కొద్దీ కుర్చీలోనే కూర్చోవడం, కాస్తంత కూడా శారీరక శ్రమ చేయకపోవడం వంటి అలవాట్లు దీర్ఘకాలం కొనసాగితే శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలు పెరుగుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇలాంటి వాళ్లు కనీసం కూర్చున్న కుర్చీలోనే కొన్ని ఆసనాలు వేయాలని సూచిస్తున్నారు. ఇవి తక్షణ ఉత్తేజంతోపాటు, పలురకాల దీర్ఘకాలిక సమస్యలకూ అడ్డుకట్ట వేస్తాయని చెబుతున్నారు. ఇందుకోసం పది రకాల ఆసనాలను సూచిస్తున్న నిపుణులు.. ఒక్కోదానికి ఒక్కో నిమిషం కేటాయించినా చాలంటున్నారు. మరి, అవేంటో ఇప్పుడు చూద్దాం! క్యాట్?– కౌ : రెండు చేతులూ మోకాళ్లపై పెట్టి నడుము సమాంతరంగా ఉంచి తలని కొంచెం వంచాలి. శ్వాస తీసుకొనేటప్పుడు నడుము భాగం ముందుకు (ఆవు ఉన్నట్లుగా) వదిలేటప్పుడు వెనక్కి అనాలి(పిల్లిలా) ప్రయోజనం : నడుము నొప్పి రాకుండా ఇది సహాయపడుతుంది. ఉన్నవారికి తగ్గిస్తుంది. ఊర్ధ్వ హస్తాసనం రెండు చేతులు పైకి పెట్టి వెనక్కి వంచాలి. ప్రయోజనం : మెడనొప్పి నివారణకు పాద హస్తాసనం రెండు చేతులతో రెండు పాదాలను పట్టుకోవాలి. ప్రయోజనం పొట్ట తగ్గడానికి, తిన్నది అరుగుదలకు ఉపయోగకరం.డయాలసిస్ చేయించుకుంటున్నారా? –



ఏవి తినాలో? ఏవి తినకూడదో తెలుసా! పార్శ్వ కోణాసనం ఎడమ కాలుమీద ఎడమ చేతిని పెట్టాలి. కుడి చేయిని పైకి పెట్టి ముందుకు వంగి కుడి కాలిను పక్కకి చాపాలి. ప్రయోజనం పొట్ట పక్క భాగంలో వచ్చే నొప్పులు తగ్గిస్తుంది. వెన్నునొప్పి, మెడనొప్పులను నివారిస్తుంది. నడుము చుట్టూ ఉన్న కొవ్వును సైతం కరిగిస్తుంది.రాజకపోతాసనం ఎడమ మోకాలిపై కుడి కాలు వేసుకొని కొంచెం ముందుకు వంగాలి. రెండు చేతులూ ముందుకు చాపి కుర్చోవాలి.ప్రయోజనం సయాటికా, మోకాలి నొప్పి నివారణకు ప్రయోజనం.గరుడాసనం రెండు కాళ్లు 'వి' ఆకారంలో చాపాలి. రెండు చేతులూ తలకు సమాంత రంగా లంబ కోణంలో పెట్టాలి.ప్రయోజనం కీళ్లనొప్పులు తగ్గిస్తుంది. వయసుతో నిమిత్తం లేకుండా ఎవరైనా వీటిని చేయవచ్చు. ఎక్కువ సేపు కార్యాలయాల్లో కూర్చొని పనిచేసే ఉద్యోగులకు మేలు. ఈ పది ఆసనాలు ఒక్కోదానికి ఒక్కో నిమిషం చొప్పున కేటాయిస్తే రోజంతా ఉల్లాసంగా ఉంటారు. ఇవి చేసే సమయంలో శ్వాసపై దృష్టిసారించాలి. వీటిని చేయడం వల్ల దీర్ఘకాలిక సమస్యల నుంచి బయటపడవచ్చు–కె. కృష్ణవేణి, యోగా గురువు, ప్రభుత్వ ఆయుర్వేదిక్ ఆసుపత్రి, అనంతపురం వక్రాసనం రెండు కాళ్లు సమాంతరంగా ఉంచి మెడ, నడుము పక్కకు తిప్పాలి. ప్రయోజనం నడుము, వెన్ను, మెడ నొప్పులు రాకుండా ఉంటాయి. వక్రాసనం వక్రాసనం వీరభద్రాసనం ఎడమ చేతిని ఎడమ కాలిపై ఉంచాలి. కుడి చేయిని పైకి చాచి, నడుము నిటారుగానే ఉంచి కుడి కాలు పక్కకి చాపాలి. రెండు చేతులు సమాంతరంగా చాచి. కుడి కాలు పక్కకి చాపాలి. కుడిచేతితో కుడికాలు భాగాన్ని తాకాలి. ఎడమ చేయి పైకి ఉంచాలి. ప్రయోజనం ఇది శరీరంలోని అన్ని భాగాలను ఉత్తేజ పరుస్తుంది. బద్ధకాన్ని దూరం చేస్తుంది. శవాసనం కుర్చీలో కూర్చొని చేతులు రెండూ మోకాళ్లపై పెట్టి గాలి పీల్చుకుని, వదలాలి. ఈ ప్రక్రియలో శ్వాసపై దృష్టిసారించాలి. ప్రయోజనం ఒత్తిడి తగ్గించి మనస్సును ప్రశాంతంగా ఉంచుతుంది. మెదడు శక్తిని పెంచుతుంది. తిర్యక్ తాడాసనం రెండు చేతులు పైకి చాపి లాక్ చేయాలి. కుడి, ఎడమ వైపు వంచాలి. ప్రయోజనం కండరాలు ఉత్తేజపడతాయి. నడుముపై ఉన్న కొవ్వును తగ్గించడానికి మేలు. ఎక్కువ సేపు కూర్చోవడం వల్ల మెడ, నడుము, వెన్నునొప్పి, పైల్స్, కళ్ల మంటలు, బద్ధకం, అలసట, అరుగుదల కాకపోవడం, ఒత్తిడి, సయాటికా, నీరసం వస్తాయంటున్నారు నిపుణులు. ఇలాంటి సమస్యలు రాకుండా ఉండాలంటే ఈ ఆసనాలకు సమయం కేటాయించడం మేలని సూచిస్తున్నారు ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య, మానసిక నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710